WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

మంగళవారం మే 27, 2025 | సంపుటి - 21 | సంచిక 250 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## దేశానికి కరోనా భయం

కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య



**న్యూఢిల్లీ, (నినాదం):** దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టి స్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెల కొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు

చార్మినార్ అందాలకు

## 2 ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

ఐదురోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు రాక



2

గాజాపై మరోమారు

## వైమానిక దాడి

దాడిలో 40మంది మృత్యువాత

గాజాలో తాజాగా జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులు మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీ యాంశంగా మారాయి. ఒక పాఠశాలపై జరిగిన ఈ దాడి కారణంగా 40 మంది మరణించారు.



3

## అఖరి రోజు అదే హోరు అదే జోరు

- గోదావరినదిని ముంచెత్తిన భక్తుల వరద
- పుణ్యస్నానమాచరించిన ప్రముఖులు
- పుష్కరాలను సక్సెస్ చేసిన అధికార యంత్రాంగం
- కాళేశ్వరంలో ముగిసిన సరస్వతీ పుష్కరాలు



5

నేటినుంచి టిడిపి

## మహానాడు

- భారీగా ఏర్పాట్లు చేసిన తమ్ముళ్లు
- పసుపుమయంగా మారిన కడప నగరం
- తరలివచ్చిన మంత్రులు...నాయకులు
- సభా ప్రాంగణంలో పారవట్టిన మంత్రి
- సైకిల్ యాత్రగా బయలుదేరిన మంత్రి
- మూడ్రోజుల పండగ కోసం నేడ బాబు రాక

టూరిజం మాది...

# టెర్రరిజం మీది

మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లే

- భారత్‌ను ద్వేషించడమే పాక్ పని
- మనకు హాని కలిగించే చర్యలతో సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

*భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికా భివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.*

**గాంధీనగర్, (నినాదం):**



2లో..



అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూ రాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడిన ట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిప డ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభి వృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్ర మోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని,

జూన్ 2 నుంచి రాష్ట్రమంతా

# స్లాట్ బుకింగ్

- వీలైనంత త్వరగా ఆధార్ - ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, (నినాదం):** అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యం లో ఆధార్ –ఈ సంతకం కూడా వీలై నంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్–ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవు తుందని అన్నారు. సోమవారం సచివాల యంలోని తన కార్యాలయంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధి కంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల ▸▸తరువాయి2లో

## విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద బీమా

- దేశ చరిత్రలోనే ఓ రికార్డు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది

**హైదరాబాద్, (నినాదం):** విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.



వివరాలు 12లో..

ట్రాఫిక్ విధుల్లో

## ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

- అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు
- సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క భేటీ

**హైదరాబాద్, (నినాదం):** ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



వివరాలు 2లో..

ముంబైలో జడివానతో

## అతలాకుతలం

107 సంవత్సరాల రికార్డు బ్రేక్



రాము, రెమోలాగా రేవంత్

## వ్యవహరిస్తున్నారు



- తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం
- గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తాం
- రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది
- మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశా భావం వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పు కుంటుందని విమర్శలు చేశారు కేటీఆర్. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సోమ వారం తెలంగాణ భవన్‌లో మీడి యాతో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన ▸▸ 2లో

## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట, (నినాదం):** రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో

*అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు.*



2



గుండెకోట్ అమరులకు

# విప్లవ వందనం

మే 21, మాడ్ గుండెకోట్ ఊచకోతను ఖండించండి! - దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ

**హైదరాబాద్, (నినాదం):** మా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మా ప్రియమైన సహచరుడు, భారత విప్లవ ఉద్యమ గొప్ప నాయకుడు, మా పార్టీ ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్), కామ్రేడ్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలి యాస్ బిఆర్ దాదా, నారాయణపూర్ జిల్లా, మాడ్ ప్రాంతంలోని గుండెకోట్ అడవిలో 2026 మే 21న నిర్వహించిన మారణహోమంలో తన ప్రాణాలను త్యాగం చేసిన వ్యక్తికి శిరస్సు వంచి వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తోందని సిపిఐ, మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది.ఈ మారణకాం డలో వీరమరణం పొందిన వారితో పాటు సీసీ స్టాఫ్ రాష్ట్ర కమిటీ స్థాయి కామ్రేడ్ నాగేశ్వర్ రావు అలియాస్ మధు అలియాస్ జంగ్ నవీన్, సీసీ సిబ్బంది సంగీత, భూమిక, వివేక, సీపీవైపీసీ కార్యదర్శి కామ్రేడ్ చందన్ అలియాస్ మహేశ్, సీపీవైపీసీ సభ్యుడు గుడ్డు, కమల్సు, రమే, ల్యాగో, ల్యాగో, ల్యాగో, ఎల్.గో. రాజేష్, రవి, సునీల్, సరిత, రేష్మ, రాజు, జమున, గీత, హంగీ, సంకి, బధ్రు, నీలేష్, సంజు... ▸▸తరువాయి2లో

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

- ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్, (నినాదం):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణ యించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నే షనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్య వాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, ▸▸తరువాయి2లో



గోదావరిలో 8మంది

## యువకుల గల్లంతు

- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు
- ఘటనపై చర్యలకు ఆదేశించిన మంత్రి వాసంశెట్టి

**కోనసీమ, (నినాదం):** కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంత య్యారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభ కార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం



2

# సినిమా రంగం కోసం ప్రత్యేక విధానం

- త్వరలో సమగ్ర విధానంతో ముందుకు వస్తాం
- చిన్న థియేటర్లను రక్షించుకోవాల్సి ఉంది
- పరిశ్రమ పెద్దలతో చర్చించడానికి సిద్ధం
- మీడియా సమావేశంలోమంత్రి కందుల దుర్గేశ్

**రాజమహేంద్రవరం, (నినాదం):** అగ్ర కథానాయకుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు'మూవీ విడుదల సమ యంలోనే థియేటర్ల బంద్ అనే అంశం ఎందుకు తెర పైకి తీసుకొచ్చారని ఏపీ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. 'మాకు ప్రభుత్వంతో సంబంధం లేదు. మా నిర్ణయాలు మేము తీసుకుం టాం' అంటున్న కొందరు, దానిని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న వైసీపీ.. కొన్ని వాస్తవాలను గ్రహించాలన్నారు. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అన్ని విధాలా సహకరిస్తుంటే ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. సోమవారం ఆయన రాజమహేం ద్రవరంలో విలేకరుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లా డిరది స్పష్టమైంది. త్వరలో సినిమా ఇండస్ట్రీకి సంబం ధించిన కొత్త పాలసీ తీసుకురాబోతున్నాం.



5

# దేశానికి కరోనా భయం..

తీసుకుంటున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడిరచింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చి మబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమో దవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీ-వల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు-చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతు న్నారు. జేఎన్ 1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీ-వల సింగ పూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటు-న్నారని వైద్య నిపుణులు వెల్లడిరచారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్‌కోవ్2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడిరచిన సంగతి తెలిసిందే.

# అందాల పోటీలకు 200 కోట్లు

చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకుని గుర్తించుకుంటున్నామని.. ప్రముఖుల చరిత్రలు బయ టకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాం డ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

## ముంబైలో జడివానతో
# అతలాకుతలం

ముంబై : ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచి కొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది.రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు- వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు-ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటువర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.

# మాజీమంత్రికాకాణికి 14 రోజుల రిమాండ్

లంచ్ తర్వాత కాకాణికి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పారు. మాజీ మంత్రిని నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో కాకాణిని వెంకటగిరి నుంచి నెల్లూరు తీసుకువచ్చి.. జిల్లా సెంట్రల్ జైలుకు తరలించారు. క్వార్ట్జ్ అక్రమాలు, భారీ పేలుళ్ల పదార్థాల వినియోగం, అట్రాసిటీ కేసుకు సంబంధించి కాకాణి ఏ4గా ఉన్నారు. కాకాణి ని కోర్టుకు తీసుకువస్తున్నందుకు ఆ ప్రాంతంలో పోలీసులు 144 సెక్షన్‌ను విధించారు. దీన్ని ఉల్లంఘిస్తూ వైసీపీకి చెందిన నేతలు కోర్టు ప్రాంగణం వద్ద గుమిగూడారు. ఈ కేసుకు సంబంధిం చి దాదాపు రెండు నెలలుగా మాజీ మంత్రి తప్పించుకుని తిరుగుతున్నారు. తాను ఎక్కడికీ పోలేదని.. నెల్లూరులోనే ఉంటానని, ఈ కేసులకు భయపడను అంటూ మొదట్లో చెప్పుకొచ్చారు మాజీ మంత్రి. కానీ ఆ తరువాత అకస్మాత్తుగా కాకాణి అదృశ్యమయ్యారు. ఆపై రెండు నెలలుగా పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ కేసుకు సంబంధించి మూడు సార్లు పోలీసులు కాకాణికి నోటీసులు జారీ చేశారు. మూడు సార్లు నోటీసులు ఇచ్చిన సమ యంలో కాకాణి లేకపోవడంతో రెండు సార్లు ఇంటి గోడకు నోటీసులు అతికించగా.. మూడో సారి బంధువులకు అందజేశారు. అయినప్పటికీ కాకాణి పోలీసుల విచారణకు హాజరుకాలేదు. దీంతో ఆయన కోసం పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు బెంగుళూరు శివారులోని ఓ రిసార్ట్‌లో కాకాణిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆపై ఆయనను విచారించగా.. పోలీసులకు ఏమాత్రం సహకరించలేదని తెలుస్తోంది. తనకేమీ తెలియదని, ఈ కేసుతో సంబంధం లేదని చెప్పినట్లు- సమాచారం. ఆపై మాజీ మంత్రిని వెంకటగిరి కోర్టులో హాజరుపర్చగా.. 14 రోజుల రిమాండ్ విధించింది న్యాయస్థానం. మరోవైపు కాకాణిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉంది. మరో రెండు రోజుల్లో కోర్టులో పిటిషన్ వేసి విచారణ నిమిత్తం కాకాణిని కస్టడీకి కోరే అవకాశం ఉంది.

# గుండెకోట్ అమరులకు విప్లవ వందనం

ఈ సహచరులందరికీ మా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వినయపూర్వకంగా నివాళులర్పించిందన్నారు. ఈ కామ్రేడ్‌ల నెరవేరని కోరికలను నెరవేరుస్తానని ప్రతిజ్ఞ చేస్తుందని, ఈ అమరవీరుల కుటుంబాలకు,స్నేహితులకు మా ఎస్ డి సి తన ప్రగాఢ సంతాపాన్ని దుఃఖాన్ని తెలియజేస్తోందని తమ ప్రకటనలో పేర్కొన్నారుఈ అమరవీరుల జ్ఞాపకార్థం షహీద్ స్మృతి సభలను నిర్వహించాలని వారి అత్యున్నత ఉద్దేశాలను నెరవేర్చాలనే ద□ఢ సంకల్పంతో పోరాట మార్గంలో ముందుకు సాగాలని మా పార్టీ దేశంలోని అన్ని పౌరులకు, పార్టీకి, పిఎల్‌జిఎ శ్రేణులకు, ప్రపంచ శ్రామిక ప్రజలకు విప్లవాత్మక సంస్థలకు పిలుపునిస్తోందన్నారు. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్ట్ ప్రభుత్వం కుట్రలో భాగంగా జరిగిన ఈ క్రూరమైన ఊచకోతను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బిఆర్ దాదా మాడ్‌లో ఉన్నారని పోలీసు నిఘా అధికారులకు ఇప్పటికే తెలుసని, ఈ 6 నెలల్లో, మాడ్ ప్రాంతంలోని వివిధ యూనిట్ల నుండి కొంతమంది బలహీనంగా మారి పోలీసు అధికారుల ముందు లొంగిపోయి దేశద్రోహులుగా మారారని, ఈ వ్యక్తుల ద్వారా మా రహస్య వార్తలు వారికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నాయన్నారు. కామ్రేడ్ బిఆర్ దాదాను లక్ష్యంగా చేసుకుని జనవరి మార్చి నెలల్లో రెండు పెద్ద వార్తల ఆధారిత ప్రచారాలు జరిగాయి కానీ అవి విజయవంతం కాలేదని,ఈ ఆపరేషన్ల తర్వాత, గత ఒకటిన్నర నెలలో, ఆ యూనిట్‌లోని 6 మంది శత్రువులకు లొంగిపోయారన్నారు. దాదా భద్రతలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సివైపిసి సభ్యులు కూడా వారిలో ఉన్నారని, మాడ్ ఉద్యమానికి నాయకత్వం వహించిన యూనిఫైడ్ కమాండ్ సభ్యుడు కూడా అదే సమయంలో దేశద్రోహిగా మారాడని,దీంతో వారి పని సులువైందన్నారు. రీకీతో సహా ఈ దేశద్రోహులందరూ కూడా ఆపరేషన్‌లో పాల్గొన్నారని, ఈ వ్యక్తుల కారణంగానే మనం ఇంత పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందని, ప్రజలను వారి నీరు, అడవులు భూమి నుండి తరిమికొట్టి, ఆస్తులను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ప్రచారం ఈ దేశద్రోహుల కారణంగానే విజయవంతమైందన్నారు.ఈ పథకం కింద, మే 17 నుండి, నారాయణపూర్ కొండగావ్ డి ఆర్ జి సిబ్బందిని ఓర్చా వైపు మోహరించడం ప్రారంభించారని, 18వ తేదీన, దంతెవాడ, బీజాపూర్ బస్తర్ ఫైటర్స్ నుండి డిఆర్‌జి సైనికులు లోపలికి వెళ్లారని, 19వ తేదీ ఉదయం 9 గంటలకు వారు మా యూనిట్ దగ్గరకు చేరుకున్నారని, ఆపరేషన్‌కు ఒక రోజు ముందు, 17వ తేదీన, ఆ యూనిట్ లోని ఒ పిసిసి సభ్యుడు తన భార్యతో పారిపోయాడని,ఈ వ్యక్తులు సమాచారం పొందడానికి ఎక్కడికి వెళ్లారు ఈ వ్యక్తులు పారిపోయిన తర్వాత, శిబిరాన్ని అక్కడి నుండి తరలించారని, 19వ తేదీ ఉదయం, పోలీసు బలగాలు సమీపంలోని గ్రామానికి చేరుకున్నాయని సమాచారం అందిన తర్వాత, వారు అక్కడి నుండి బయలు దేరుతుండగా, మార్గమధ్యలో, పోలీసు సిబ్బందితో మొదటి ఎన్‌కౌంటర్ ఉదయం 10 గంటలకు జరిగిందని తమ ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత, రోజంతా 5 ఎన్‌కౌంటర్లు జరిగాయని, ఈ ఎన్‌కౌంటర్లలో ఎవరికీ హాని జరగలేదని, చుట్టుముట్టబడిన ప్రాంతం నుండి బయటపడటానికి వారు 20న రోజంతా ప్రయత్నించారని, కానీ విఫలమయ్యారన్నారు. రాత్రిపూట 20 వేల మంది పోలీసు బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయని, 21వ తేదీ ఉదయం ఫైనల్ కాగర్ పేరుతో జరుగుతున్న ఈ ఊచకోత వెనుక ప్రభుత్వం యొక్క నిజమైన ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవాలని, మన దేశాన్ని, దాని సంపదను పర్యావరణాన్ని కాపాడటానికి తమ ప్రాణాలను త్యాగం చేసే నిజమైన దేశభక్తుల భావజాలం రాజకీయాలకు మద్దతు ఇవ్వాలని మేము దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఆ అమరవీరులకు వందనమని, దేశాన్ని, దాని ఆస్తులను అమ్మేస్తున్న వారికి వ్యతిరేకంగా మనం సంఘటితమవుదామని తమ ప్రకటనలో పిలుపునిచ్చారు.

### ఈ ప్రభుత్వాన్ని అడగండి...

భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఆర్మీ అధికారులు ఉగ్రవాదులు కలిసి ఉన్నట్లు ఆధారాలను ప్రదర్శిస్తోంది... ఇది నిజమని మనం నమ్మితే... పాకిస్తాన్ డీజీఎంఓ ఆదేశాల మేరకు కాల్పుల విరమణ వెంటనే ఎలా అమల్లోకి వచ్చింది మన దేశంలోని ప్రజాస్వామ్య విప్లవాత్మక ప్రజలు శాంతియుత చర్చల ద్వారా సమస్యను పరిష్కరించడానికి కాల్పుల విరమణ కోసం చేసిన విజ్ఞప్తులను వినరు కానీ ప్రభుత్వం వందలాది గిరిజన ప్రజలను విప్లవకారులను హత్య చేయడానికి ప్రణాళికను అమలు చేస్తోందని, ఇలా ఎందుకు జరుగుతోంది పాకిస్తాన్ తో కాల్పుల విరమణ అంశంపై మోడీ నోరు మూయించిన శక్తి ఏది అయితే దేశంలో దేని విజయం కోసం తిరంగ యాత్ర నిర్వహిస్తారు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కాదా ఇలా చెప్పడం అంటే మనం పాకిస్తాన్ తో యుద్ధం కోరుకుంటున్నామని కాదని, దేశంలో అధికారంలో ఉన్న వ్యక్తులు, పెద్ద కార్పొరేట్లు సామ్రాజ్యవాదుల మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవాలన్నారు. అవసరమైనప్పుడల్లా, మేము ఈ ప్రజల కోసం అటువంటి వాతావరణాన్ని స□ష్టిస్తూనే ఉంటామన్నారు. విప్లవాత్మక ఉద్యమంలో మన అమరవీరులైన సహచరుల సహకారం గురించి మా సీసీ ఒక చిన్న పుస్తకాన్ని విడుదల చేస్తుందన్నారు.



## గాజాపై మరోమారు
# వైమానిక దాడి

**గాజా:** ఈ దాడి గాజా నగరంలోని ఒక పాఠశాలపై జరిగింది. ఇక్కడ పలు కుటుంబాలు ఆశ్రయం పొందుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం ఈ పాఠశాలలో హమాస్ కమాండ్ సెంటర్ ఉందని పేర్కొంది. అయితే ఈ వాదనపై స్థానికులు, అంతర్జాతీయ సంస్థలు సందేహం వ్యక్తం చేశాయి. ఈ దాడిలో మరణించిన వారిలో పిల్లలు, మహిళలు కూడా ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ దాడి గాజాలోని ఒక రద్దీ ప్రాంతంలో జరిగింది. అక్కడ పాఠశాలలు తరచూ ఆశ్రయ కేంద్రాలుగా ఉన్నాయి. స్థానిక ఆసుపత్రుల నివేదికల ప్రకారం, ఈ దాడిలో 40 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికులలో భయాందోళనలను రేకెత్తించింది. ఎందుకంటే పాఠశాలలు సాధారణంగా సురక్షిత ప్రాంతాలుగా పరిగణించబడతాయి. ఈ దాడి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించినట్లు- విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే సామాన్య పౌరులు, ముఖ్యంగా పిల్లలు ఈ హింసలో బాధితులయ్యారు. ఈ ఘటన గాజాలోని జన జీవనాన్ని మరింత దిగ్భ్రాం□'రతికి గురిచేసింది. ఇది మానవ హక్కులు, అంతర్జాతీయ చట్టాలపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గాజా స్ట్రిప్, దశాబ్దాలుగా ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు కేంద్ర బిందువుగా మారిపోయింది. హమాస్, గాజాను నియంత్రించే సైనిక సంస్థ ఇజ్రాయెల్‌తో దీర్ఘకాల విభేదాలను కలిగి ఉంది. ఈ విభేదాలు తరచూ హింసాత్మక ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఇందులో ఇజ్రాయెల్ వైమానిక దాడులు, హమాస్ రాకెట్ దాడులు ప్రధానమైనవి. తాజా దాడులు ఒక స్థానిక పాఠశాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఈ ఘర్షణ మరోసారి హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఐక్యరాష్ట్ర సమితిసహా ఇతర మానవ హక్కుల సంస్థలు ఈ దాడిని ఖండిరచి, దీనిపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశాయి. ఈ సమయంలో అనేక మంది సోషల్ మీడియా వేదికగా దాడి చిత్రాలను పంచుకుంటు-న్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ఘర్షణ దశాబ్దాలుగా కొనసాగుతోంది. గాజా స్ట్రిప్, హమాస్ నియంత్రణలో ఉన్న ప్రాంతం కాగా, ఇజ్రాయెల్ భద్రతా దళాలకు, హమాస్ మధ్య తరచూ ఘర్షణ కేంద్రంగా మారింది. తాజా దాడులు హమాస్ నుంచి ఇజ్రాయెల్ ప్రతిస్పందనగా నిర్వహించినట్లు- తెలుస్తోంది. ఈ దాడి గాజా ప్రజల జీవన పరిస్థితులపై మరింత ప్రభావం చూపించింది. ఇప్పటికే ఆర్థిక ఆంక్షలు, మౌలిక సదుపాయాల కొరత, నిరంతర హింసతో సతమతమవుతున్న గాజా ప్రజలు, ఈ దాడి వల్ల మరింత బాధలను ఎదుర్కొంటున్నారు.

# టూరిజం మాది.. టెర్రరిజం మీది



తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు-రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణ యాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతు న్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్- అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోదీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోదీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోదీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడిరచింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడిరచారు. వేదిక వద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖురేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

కానీ, దేశంలో కుల గణన చేసేం దుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడిరచారు.

## రాము, రెమోలాగా రేవంత్
# వ్యవహరిస్తున్నారు

పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా


**హైదరాబాద్:**
హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు- నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు- మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత దేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు.

# 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు-రిజిస్ట్రేషన్ పక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్‌కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటి సారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియ మించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయ పూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడిరచారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు..





# సరస్వతీ పుష్కరాలను చాలెంజ్‌గా తీసుకున్నం

- సీఎం ఆలోచన మేరకు పుష్కరాలు దిగ్విజయం
- అధికార యంత్రాంగం సేవలు అభినందనీయం
- రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం): ప్రసిద్ధి గాంచిన కాళేశ్వరం క్షేత్రంలో అంతర్వాహిని సరస్వతి పుష్కరాలను ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహించామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత్రదారులయ్యారని జిల్లా యంత్రాంగాన్నిఅభినందించారు. భగవంతుడు పుష్కరాలు నిర్వహించే అవకాశం కల్పించాడని 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు పుష్కరాలు దిగ్విజయం చేశారని తెలిపారు. వర్షం వల్ల అంతరాయం ఏర్పడిన భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సరస్వతి మాతా 17 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని, ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల భక్తులకు మంచినీరు, అన్నదానం చేశారని అభినందించారు. రాబోవు గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణ లో ఎపుడు ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు. కాశీ పండితులు. ప్రతి రోజు సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది. మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని, టీవీ ఛానెళ్ల ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు. శాఖల సమన్వయం వల్ల సాధ్యం వచ్చిందని చేశారు. బ్రహ్మోత్సవాలు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు. పుణ్య స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎప్పుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ సరస్వతీ పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషి చేసిన అధికారులకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాల విజయవంతానికి కృషి చేశారని అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని, పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందిందని ఉందని ఆయన పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం చిన్న గ్రామం అని ఈ గ్రామంలో ఇంత గొప్ప మహా సరస్వతి పుష్కరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. 5 నెలల ముందు నుండి ప్రణాళికలు సిద్ధం చేశామని అందుకు అనుగుణంగా ప్రభుత్వం 40 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటి ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన చేశామని అన్నారు. పుష్కరాల నిర్వహణకు సహకరించిన స్థానిక ప్రజలకు, అధికారులకు క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సరస్వతి పుష్కరాలు మొదటి 12 రోజులు అది ఆరంభమని, సంవత్సరం కాలం పొడవున ఈ సరస్వతి పుష్కరాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ నాగఫణి శర్మ, ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మదన్ మోహన్, మక్కన్ సింగ్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.


## SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టీటీసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 24.05.2025న లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) మోహన్ రావు కుందనం, తండ్రి: మాదన్న కుందనం, వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం: 7-2-296, ఎస్ఆర్‌టి-75, సనత్ నగర్, సనత్ నగర్ బస్ స్టాప్ దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా-500018, బి/ఓ: "కుందనం ట్రేడర్స్" యొక్క యజమాని- నెం. 2-104, కుందనం టవర్స్, సూరారం ఎక్స్ రోడ్స్, సాయిబాబా ఆలయం దగ్గర, కుత్బుల్లాపూర్, హైదరాబాద్-500055, సెల్: 9951124577. 2) కుందనం లత, భర్త: కె మోహన్ రావు, వయస్సు: 44 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం: 7-2-296, ఎస్ఆర్‌టి-75, సనత్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా-500018, సెల్: 9502486383. 3) కళ్యాణి కృష్ణ, తండ్రి: రామి రెడ్డి, వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 7-2-295, ఎస్ఆర్‌టి-74, ఎస్ఆర్‌టి కాలనీ, సనత్ నగర్, హైదరాబాద్-500018, బి/ఓ: "కృష్ణా శానిటరీ వర్క్స్" యొక్క యజమాని, సనత్ నగర్, హైదరాబాద్-500018, 9948325510. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 32,32,796/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల తొంభై ఆరు మాత్రమే) |

BSRBGTF1906150005 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు కుందనం మోహన్ రావ్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 15.06.2019, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 13656/2019, కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, గాజులరామారం గ్రా॥ వద్ద సర్వే నెంలు. 44, 45, 46, 57 & 58 లలో మొత్తం విస్తీర్ణము 164.4 చ॥గ॥లు లేదా 137.50 చ॥మీ॥లు కలిగిన ప్లాట్ నెం. 18/భాగము (ఉత్తరం వైపు పోర్షన్), ఇం.నెం. 2-104, పిటిఐఎన్: 1150203617 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు వైపు: 100'-0" ఎన్.హెచ్ రోడ్డు, ప్రస్తుతం: 100 అడుగుల రోడ్డు, పడమర వైపు: ప్లాట్ నెం. 29, ఉత్తరం వైపు: ప్లాట్ నెం. 19, ప్రస్తుతం: పొరుగువారి ఇల్లు, దక్షిణం వైపు: ప్లాట్ నెం. 18/భాగము (దక్షిణం వైపు పోర్షన్), ప్రస్తుతం: భవనం ఇం.నెం. 2-104/1.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: కుత్బుల్లాపూర్ — సం/- అధీకృత అధికారి
తేది: 24.05.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## यूनियन बैंक Union Bank of India — మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (SOL ID: 33100) - మహబూబ్‌నగర్ రీజియన్, మొబైల్ నెం. 9100660222, ఇ-మెయిల్ ఐడి: ubin0533106@unionbankofindia.Bank.

Ref: 33100/SARFAESIA/Possession Notice/610369740/2025-26 Date: 21.05.2025

### స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (SOL ID: 33100) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: 28.02.2025 ప్రకారము రుణగ్రహీత/లు, రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీమతి కె రాజేశ్వరి భర్త కె క్రాంతి కుమార్, చిరునామా: ఇం.నెం. 8-6-21/బి, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్: 9440663906. సహ-దరఖాస్తుదారు: శ్రీ కె క్రాంతి కుమార్ తండ్రి కె మృత్యుంజయ, చిరునామా: ఇం.నెం. 8-6-21/బి, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ పోస్ట్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001, మొబైల్: 9440663906 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 12,58,673/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు 21 మే, 2025న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (SOL ID-33100) వారికి చెందవలసిన బకాయి మొత్తము రూ. 12,58,673/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును. రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

### ఆస్తి యొక్క షెడ్యూల్

శ్రీమతి కె రాజేశ్వరి (రుణగ్రహీత) భర్త కె క్రాంతి కుమార్ కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం-509001, మహబూబ్‌నగర్ జిల్లా & పోస్ట్, పద్మావతి కాలనీ వద్ద సర్వే నెం. 211/1లో 433.00 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 3 & 4లోని నివాస ఇంటి నెం. 8-6-21/బి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాంభూపాల్ రెడ్డి యొక్క ప్లాట్ నెం. 5/ఇం.నెం. 8-6-8/3, పడమర: 20'-0" అడుగుల రోడ్డు, ఉత్తరం: ఎన్‌జిఓస్ హెచ్‌బిఎస్ పార్క్, దక్షిణం: మాజీ సైనికుడికి కేటాయించబడిన భూమి/10 అడుగుల రోడ్డు.

తేది: 21.05.2025 — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: మహబూబ్‌నగర్ — మహబూబ్‌నగర్-1 బ్రాంచ్ (SOL ID: 33100), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## HINDUJA HOUSING FINANCE LIMITED

నమోదిత కార్యాలయం: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు. ఇ-మెయిల్: auction@hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)

### ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం- IV-A) (రూల్ 8 (6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయిల మొత్తం రూ.40,07,916/- రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

**ఆస్తి తనిఖీ తేదీ: 10-జూన్-2025. బయానా చివరి తేదీ: 16-జూన్-2025న సా.5 గం.ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 18-జూన్-2025 -1100 గంటలు-1300 గంటలు. బిడ్ పెరుగుదల మొత్తం: రూ. 10,000/-**

1 AP/WGL/KRNR/A000000377. 1. శ్రీ కలిపిండి జగదీష్ ఫణీంద్ర తండ్రి కలిపిండి దుర్గారావు. ఇం.నెం. 9-63/1బి, కుశాల్‌నగర్, మిలన్ గార్డెన్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103 2. శ్రీమతి కలిపిండి లక్ష్మీ పార్వతి భర్త శ్రీ కలిపిండి దుర్గారావు. ఇం.నెం. 19-55/5బి, సిద్దిపేట మండలం, సిద్దిపేట, మెదక్, హనుమాన్ టెంపుల్, రూరల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 502103. 3. తండ్రి కలిపిండి కొరుమ నాయుడు. ఫ్లాట్ నెం. 306, మూడవ అంతస్తు, వార్డ్ నెం 3, రంగదంపల్లి, సిద్దిపేట టౌన్, సిద్దిపేట మున్సిపాలిటీ, సిద్దిపేట జిల్లా-502103. స్వాధీనత తేదీ: 16-04-2024

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| 09-09-2023 & రూ.29,81,374/- 18-06-2025 నాటికి బకాయి మొత్తం: రూ.37,11,803/- | రూ.32,40,080/- | రూ.3,24,008/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సిద్దిపేట్ జిల్లా 502103, సిద్దిపేట్ మున్సిపాలిటీ, సిద్దిపేట్ టౌన్, రంగదంపల్లి, వార్డు నెం.3 వద్ద ఉన్న సర్వే నెం. 1050/ఎ, 1050/సి, 1049 లలోని 2742.82 చ.గ.లు లేదా 2291.27 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో "గ్రీన్ హోమ్స్"కి సంబంధించి 2742.82 చ.గ.లలో 58.9 చ.గ.ల అవిభాజ్య వాటాతో పాటు 1197.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం.306. సరిహద్దులు: భూమికి సరిహద్దులు: ఫ్లాట్ తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 6'-06" వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం. అపార్ట్‌మెంట్ తూర్పు: ఇతరుల యొక్క ఓపెన్ ప్లేస్, పశ్చిమం: 21'-00" వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30'-00" వెడల్పు రోడ్డు & ఇతరుల యొక్క ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఇతరుల యొక్క ఓపెన్ ప్లేస్.

2 AP/WGL/KRNR/A000000526. 1. శ్రీ మాచర్ల గణేష్ 2. శ్రీమతి మాచర్ల సునీత. ఇం.నెం. 5-33/1, అంబేద్కర్ నగర్, చేర్యాల, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 506223. స్వాధీనత తేదీ: 22-07-2024

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| 27/02/2024 & రూ.9,67,770/- 19-06-2025 నాటికి బకాయి మొత్తం: రూ.12,35,617/- | రూ.13,69,440/- | రూ.1,36,944/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ జిల్లా చేర్యాల రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట్ జిల్లా, చేర్యాల మండలం, చేర్యాల మున్సిపాలిటీ, చేర్యాల గ్రామం వద్ద ఉన్న 47.66 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 5-33/1 గల నిర్మాణ ఇంటి క్రింద ఉన్న ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: 6'.0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: మాచర్ల శ్రీనివాస్ ఇల్లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: కాటం యెల్లయ్య ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్.

**ఆస్తి తనిఖీ తేదీ: 16-జూన్-2025. బయానా చివరి తేదీ: 30-జూన్-2025న సా.5 గం.ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 02-జూలై-2025 -1100 గంటలు-1300 గంటలు. బిడ్ పెరుగుదల మొత్తం: రూ. 10,000/-**

3 1. AP/WGL/KRNR/A000000290 & AP/WGL/KRNR/A000000388. 1 శ్రీ చట్లపల్లి చంద్ర శేఖర్ 2. శ్రీమతి చట్లపల్లి భవాని. ఇం.నెం. 7-21 రుద్రారం, మిర్దొడ్డి, అర్బన్, సిద్దిపేట తెలంగాణ, భారతదేశం - 502212 మరియు సర్వే నెం. 1806/1 ప్లాట్ నెం 18 మరియు పార్ట్ 19, కరీంనగర్, ప్రశాంత్ నగర్, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం-502103. స్వాధీనత తేదీ: 23-07-2024

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| 10/07/2024 & రూ.14,48,434/- 25-06-2025 నాటికి బకాయి మొత్తం: రూ.14,63,217/- | రూ.48,14,929/- | రూ.4,81,493/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: భారత దేశం- 502103, తెలంగాణ, సిద్దిపేట్, కరీంనగర్ అర్బన్, 183.52 చ.మీ.లకు సమానమైన 219.50 చ.గ.ల విస్తీర్ణము ప్లాట్ నెం. 18 మరియు భాగము 19 (ఉత్తరం వైపు), సర్వే నెం. 1806/1లోని సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్, ప్రశాంత్ నగర్ (పాత జీపీ) వద్ద ఉన్న స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఇతరుల ఓపెన్ ప్లేస్, పశ్చిమం: రోడ్డు 18 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం. 17, దక్షిణం: ఇతరుల ఓపెన్ ప్లేస్.

4 AP/WGL/KRNR/A000000015. 1. శ్రీ రవీందర్ పోదేటి 2. సరోజా పోదేటి. ఇం.నెం. 7-4-90/బి, జమ్మికుంట మండలం, జమ్మికుంట మండలం, సివిల్ హాస్పిటల్ రోడ్ దగ్గర, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505122 & సర్వే నెం. 1361, ఇం.నెం. 3-7-635/1, వావిలాలపల్లి, కరీంనగర్ ఇం.నెం. 10-4-214 సమీపాన, మొత్తం చ.గ.లు 166.66, వావిలాలపల్లి, కరీంనగర్, విద్యాధారి హై స్కూల్ & సెయింట్ పాల్స్ హై స్కూల్ సమీపాన, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. స్వాధీనత తేదీ: 14-09-2024

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| 05.06.2024 & రూ.42,47,710/- 17-04-2025 నాటికి బకాయి మొత్తం: రూ.46,70,218/- | రూ.62,12,080/- | రూ.6,21,208/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కరీంనగర్- 505001, సబ్ జిల్లా మరియు జిల్లా అధికార పరిధి క్రింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ టౌన్, వావిలాలపల్లి లొకాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 1361లోని 150.00 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి ప్లాట్ నెం.16. సరిహద్దులు: తూర్పు: వి.అరుణ జ్యోతి యొక్క ప్లాట్ నెం.14 మరియు రాజేంద్ర ప్రసాద్ యొక్క ప్లాట్ నెం. 13. పశ్చిమం: వావిలాల రాజి రెడ్డి యొక్క పాట్ నెం.18. ఉత్తరం: వావిలాల మల్లా రెడ్డి యొక్క ప్లాట్ నెం.15. దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు.

చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను.

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటిరి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:- 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రిసోర్స్ ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు (ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి) ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి బాధ్యత వహించదు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటర్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటర్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటర్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఈ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఈ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ ఓన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, మిస్ ధరణి మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@clindia.com 7. ఇ-వేలంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తిగల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 30-జూన్-2025న లేదా అంతకు ముందు చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, HHFL ప్రాంతీయ కార్యాలయం: నెం. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో సమర్పించాలి. చివరిగా 30-జూన్-2025 మ. 03:00 గంటలలోపు పంపాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ - (పైన పేర్కొన్న విధంగా) ఆస్తి (పైన పేర్కొన్న విధంగా)" అని వ్రాయాలి. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటర్‌తో పేర్కొన్న బయానాను చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం స్వయంచాలకంగా ప్రతిసారీ 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, కె.శంకర్, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 కు ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి సర్వీస్ ప్రొవైడర్. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది. మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/RTGS/Chq ద్వారా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయంలో) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి, లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్ పేరున అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ కొరకు వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఖర్చులు మరియు ఇతర అనుషంగీక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం తుది, కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించలేనిది. 23. బిడ్‌లను సమర్పించిన అందరు బిడ్డర్లు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారిని సంప్రదించండి: కె.శంకర్, మొబైల్ నెం. 9676399441 & 9704128567. 25. ఈ ప్రచురణ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 27.05.2025. — సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్




# ఆఖరి రోజు అదే హోరు అదే జోరు

- గోదావరినదిని ముంచెత్తిన భక్తుల వరద
- పుణ్యస్నానమాచరించిన ప్రముఖులు
- పుష్కరాలను సక్సెస్ చేసిన అధికార యంత్రాంగం
- కాళేశ్వరంలో ముగిసిన సరస్వతీ పుష్కరాలు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం): గత 12రోజులుగా దక్షణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్రంగా అత్యంత వైభవంగా జరిగిన సరస్వతీ పుష్కరాలు సోమవారంతో ముగిశాయి. సరస్వతీ పుష్కరాలు చివరి రోజు, సోమవారం శివుడికి అత్యంత పవిత్రమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పుష్కర స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ నెల 15న సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కాగా నాటి నుంచి ముగిసే వరకు భక్తుల తాకిడి ఏ మాత్రం తగ్గలేదు. తెలంగాణ, మహా రాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. ఆఖరి రోజున సైతం కాళేశ్వర క్షేత్రానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

**భక్తుల సౌకర్యాల్లో అధికార యంత్రాంగం...**

గత 11 రోజులుగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతీ త్రివేణి సంగమంలో పుష్కర స్నానం, స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యం త్రాంగం పటిష్ట చర్యలు చేపట్టారు. భక్తులకు త్రాగునీరు సరఫరా, త్రివేణి సంగమం వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, ఏదేని అస్వస్థతకు గురైన భక్తులకు వైద్య సేవలు అందించారు. పంచాయతీ రాజ్ విభాగం మూడు షిఫ్టుల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ డబ్ల్యుఎస్ శాఖ ద్వారా మంచినీరు, మరుగుదొడ్ల నిర్వహణ చేశారు. విద్యుత్తు శాఖ ద్వారా నిరంతరం విద్యుత్తు సరఫరా చేశారు.

**ఉప్పొంగిన భక్తి పారవశ్యం...**

సరస్వతీ పుష్కరాల చివరి రోజు కావడంతో భక్తుల్లో భక్తి పారవశ్యం ఉప్పొంగిపోయింది. గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. అయితే సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరినది తీరం, ఆలయ పరిసరాల్లో సెల్ఫీలు, దిగుతూ శివయ్య సన్నిధిలో భక్తి పారవశ్యంతో ఉప్పొంగి పోయారు. చిన్నారులు అట బొమ్మలు కొనుగోళ్లు, శీతల పానీయాలు, నిమ్మ రసం, లస్సీ, విజయ డైరీ ఉత్పత్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఏర్పాటు చేసిన త్రాగునీరు సేవించి ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందారు,

**ప్రముఖుల పుష్కర స్నానాలు...**

కాళేశ్వర క్షేత్రంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల చివరి రోజు కావడంతో పలువురు ప్రముఖులు కాళేశ్వరం చేరుకుని గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. సరస్వతి ఘాట్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు దంపతులు, ప్రత్యేక స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ దంపతులు పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సంకల్పం, తర్పణం, అర్ఘ్యం, సూర్య నమస్కారాలు చేశారు. ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సైతం కాళేశ్వరంలో పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు.








## లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్

CIN: L65920TG1923PLC000044
రిజిస్టర్డ్ ఆఫీస్: 1-10-60/3, "సూర్యోదయ", 1వ అంతస్తు, బేగంపేట్, హైదరాబాద్-500 016.
టెలి నం. 040-27760301/27767794, ఇ-మెయిల్: lakshmi_lfic@yahoo.com, వెబ్‌సైట్: www.lakshmifinance.org.in

31 మార్చి, 2025 నాటి త్రైమాసిక మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిటెయిన ఆర్థిక ఫలితాల స్టేట్‌మెంట్ సారాంశం (మొత్తం రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసిక ముగింపు 31.03.2025 | సంవత్సర ముగింపు 31.03.2025 | త్రైమాసిక ముగింపు 31.03.2024 |
|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 169.43 | 771.91 | 355.83 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (479.80) | 243.25 | 176.24 |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (479.80) | 243.25 | 176.24 |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుల తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (263.77) | 357.98 | 191.29 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/(నష్టము) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత)) | (268.17) | 353.58 | 196.87 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 300.00 | 300.00 | 300.00 |
| 7 | రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వ్ మినహా) గత సంవత్సరపు ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | 0 | 5,584.98 | 0 |
| 8 | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/- చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన లేక కొనసాగక పోయిననూ) -బేసిక్ మరియు డైల్యూటెడ్. | (8.79) | 11.93 | 6.38 |

గమనికలు:1 పైన తెలిపిన ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 26 మే, 2025న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
2. కంపెనీ సభ్యుల ఆమోదానికి లోబడి 31 మార్చి, 2025 సంవత్సర ముగింపు కొరకు ఒక్కొక్కటి రూ.10/- చొప్పున ఒక ఈక్విటీ వాటాకు రూ.03/- (30%) వంతున డివిడెండును బోర్డు వారు సిఫారసు చేసినారు.
3. సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పైన తెలిపిన వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ మరియు జాబితాలో గల సంస్థ వద్ద కూడా లభ్యమగును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
సం/-
కె. హరిశ్చంద్రప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్ (DIN No. 00012564)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 26.05.2025
ఫలితాలను చూచుటకు QR కోడ్ స్కాన్ చేయవలెను.

# ధాన్యం కొనుగోళ్లు మిథ్య!

సంపాదకీయం

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఏపీలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

# నాలుగో ఆర్థిక వ్యవస్థగా నవోదయం!



ప్రపంచ ఆర్థిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఒక మైలురాయిని మనం దాటాం. మే 2025 నాటికే, మనదేశం జపాన్‌ను అధిగమించి, ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది! ఇది కేవలం ఒక అంకె కాదు, మన దేశ ప్రగతికి, మన ప్రజల నిరంతర కృషికి, మోదీ ప్రభుత్వ పటిష్టమైన విధానాలకు లభించిన అరుదైన గౌరవం. నీతి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం స్వయంగా అంతర్జాతీయ ద్రవ్య నిధి డేటాను ఉటంకిస్తూ ఈ శుభవార్తను తెలియజేశారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థల జాబితాను చూస్తే, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, చైనా, జర్మనీ తర్వాత మన భారతదేశం నాలుగో స్థానంలో నిలబడటం నిజంగా గర్వకారణం. గతంలో ఐదో స్థానంలో ఉన్న మనం, సుమారు \$4.19 లక్షల కోట్ల డాలర్లు (సుమారుగా 35,600 కోట్ల రూపాయలు) నుంచి 4.39 లక్షల కోట్ల డాలర్ల స్థూల జాతీయోత్పత్తి తో జపాన్‌ను వెనక్కి నెట్టగలిగాం. ఈ పరిణామం మన దేశం ఎంత వేగంగా పురోగమిస్తోందో, ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎంత బలంగా ఎదుగుతోందో స్పష్టం చేస్తోంది.

**ఈ విజయం వెనుక ఉన్న ప్రస్థానం: మలుపులు, మార్పులు:**

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, మన భారతదేశం వ్యవసాయ ఆధారిత, తక్కువ ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాబల్యం, 'లైసెన్స్ రాజ్' వంటివి తొలి దశాబ్దాల్లో వృద్ధిని కొంత పరిమితం చేశాయి. అయితే, ముఖ్యంగా గత దశాబ్దంలో మనం స్థిరంగా అధిక వృద్ధి రేట్లను నమోదు చేస్తూ వచ్చాం. ఈ అద్భుతమైన ఆర్థిక వృద్ధికి అనేక అంశాలు దోహదపడ్డాయి. వాటిని కాస్త లోతుగా పరిశీలిద్దాం.

**సేవల రంగం: ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక**

మన దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది సేవల రంగం. సమాచార సాంకేతికత , ఐటీ ఆధారిత సేవలు, ఆర్థిక సేవలు, టెలికమ్యూనికేషన్స్ వంటివి అద్భుతమైన వృద్ధిని నమోదు చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా మన ఐటీ నిపుణులు తమ సత్తా చాటుతున్నారు. అంతేకాదు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వంటి ఆవిష్కరణలతో డిజిటల్ చెల్లింపులలో మనం ప్రపంచ నాయకులుగా మారాం. ఫిన్‌టెక్ స్టార్టప్‌లు, సరసమైన డేటా ధరలు, విస్తృతమైన మొబైల్ నెట్‌వర్క్ ఇవన్నీ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిని వేశాయి. పర్యాటకం, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి ఇతర సేవలు కూడా గణనీయంగా పుంజుకుంటున్నాయి.

**తయారీ, వ్యవసాయ రంగాలు – నూతన ఉత్తేజం**

కేవలం సేవల రంగానికే పరిమితం కాకుండా, "మేక్ ఇన్ ఇండియా", "ఆత్మనిర్భర్ భారత్" వంటి కార్యక్రమాలు దేశీయ తయారీని ప్రోత్సహిస్తున్నాయి. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలు మొబైల్ ఫోన్లు, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాలలో దేశీయ ఉత్పత్తిని గణనీయంగా పెంచాయి. ఇది దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, భారతదేశాన్ని ప్రపంచ సరఫరా గొలుసులో ఒక ముఖ్యమైన భాగంగా మార్చుతోంది. ఇప్పటికీ మన జనాభాలో అధిక భాగం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. దేశ ఆహార భద్రతకు ఈ రంగం కీలకం. సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, మెరుగైన నీటిపారుదల, పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ వృద్ధికి కూడా అపారమైన అవకాశాలున్నాయి.

**జనాభా ప్రయోజనం, పెట్టుబడుల ఆకర్షణ**

140 కోట్లకు పైగా జనాభా, పెరుగుతున్న పట్టణీకరణ, అధికమవుతున్న ఆదాయాలతో, భారతదేశం ఒక పెద్ద వినియోగ మార్కెట్‌గా ఆవిర్భవించింది. మన దేశ జనాభాలో ఎక్కువ భాగం యువతే కావడంతో, వారి ఆకాంక్షలు, వినియోగపు అలవాట్లు ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఇది మన దేశానికి లభించిన జనాభా ప్రయోజనం. స్థిరమైన ఆర్థిక వాతావరణం, ప్రభుత్వ సంస్కరణలు, ఇంత పెద్ద మార్కెట్ కారణంగా భారతదేశం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిరంతరం ఆకర్షిస్తోంది.

**మౌలిక సదుపాయాలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్**

రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న భారీ వ్యయం ప్రైవేటు పెట్టుబడులకు కూడా అనుకూల వాతావరణం కల్పిస్తోంది. ఆధార్, డిజీలాకర్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఇండియా స్టాక్) ఆర్థిక కార్యకలాపాలను సులభతరం చేసింది, పారదర్శకతను పెంచింది, ఆర్థిక చేరికను ప్రోత్సహించింది. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యం విస్తరిస్తుండటంతో డిజిటల్ సేవలకు డిమాండ్ పెరుగుతోంది.

**విధాన సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం**

వస్తు సేవల పన్ను పరోక్ష పన్నుల వ్యవస్థను ఏకీకృతం చేసి, "ఒకే దేశం, ఒకే మార్కెట్" లక్ష్యానికి దోహదపడింది. దివాలా స్మృతి వంటి సంస్కరణలు రుణ సంస్కృతిని మెరుగుపరిచాయి. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో మనం సాధించిన పురోగతి వ్యాపార ప్రక్రియలను సులభతరం చేసింది. గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న రాజకీయ స్థిరత్వం కూడా ఆర్థిక ప్రణాళికలు, సంస్కరణల అమలుకు ఎంతో తోడ్పడింది. ఈ అన్ని అంశాల సమ్మేళనమే మన భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక యవనికపై ఈ స్థాయిలో నిలబెట్టింది.

**భవిష్యత్ లక్ష్యం – జర్మనీని అధిగమించి, మూడో స్థానం వైపు**

మన ప్రగతి ఇక్కడితో ఆగిపోదు! భారతదేశం రాబోయే 2.5 నుండి 3 సంవత్సరాలలో జర్మనీని అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, భారతదేశం రాబోయే సంవత్సరాల్లో కూడా ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని భావిస్తున్నారు. 2025లో 6.2%, 2026లో 6.3% వృద్ధి రేటును నమోదు చేయవచ్చని అంచనాలున్నాయి. జపాన్ ఆర్థిక వ్యవస్థ దశాబ్దాలుగా స్తబ్దుగా ఉండటం, వృద్ధాప్య జనాభా వంటి కారణాల వల్ల మనం దాన్ని అధిగమించగలిగాం. జర్మనీ ప్రధానంగా తయారీ, ఎగుమతులపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ. మన దేశీయ మార్కెట్ బలం, సేవల రంగం వృద్ధి, తయారీ రంగాన్ని బలోపేతం చేసుకోవడం ద్వారా మనం ఈ లక్ష్యాన్ని సాధించగలం.

**మూడో ర్యాంకు సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు**

నిస్సందేహంగా, ఈ ప్రగతి ప్రస్థానంలో భారతదేశం కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కోవాల్సి ఉంది. వీటిని అధిగమించడం ద్వారానే మూడో ర్యాంకును సుస్థిరం చేసుకోగలం. ఆదాయ అసమానతలు, పేదరికం ఇప్పటికీ ముఖ్యమైన సమస్యలుగా ఉన్నాయి. ఆర్థిక వృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా చేరడం ముఖ్యం. ముఖ్యంగా యువతలో నిరుద్యోగిత ఒక సవాలుగా మిగిలింది. పెరుగుతున్న శ్రామిక శక్తికి తగినన్ని నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగం ఇప్పటికీ తక్కువ ఉత్పాదకత, వాతావరణ మార్పుల ప్రభావం వంటి సమస్యలతో సతమతమవుతోంది. దీన్ని మరింత బలోపేతం చేయాలి. అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, పెరుగుతున్న అవసరాలకు తగినట్లుగా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాల్సి ఉంది. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతూ, ద్రవ్యలోటును తగ్గించుకోవడం ఆర్థిక స్థిరత్వానికి కీలకం. అంతేకాకుండా, అధిక జీడీపీ వృద్ధి ఉన్నప్పటికీ, మానవ అభివృద్ధి సూచిక లో భారతదేశం ర్యాంకు మెరుగుపడాల్సిన అవసరం ఉంది. విద్య, ఆరోగ్యం, జీవన ప్రమాణాలలో అసమానతలు కొనసాగుతున్నాయి. సమ్మిళిత వృద్ధి సాధించాలంటే ఈ సూచికలను మెరుగుపరచడం అత్యవసరం. ఆర్థిక వృద్ధి పర్యావరణానికి హాని కలిగించకుండా చూసుకోవడం, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం, వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడం వంటి పర్యావరణ పరిరక్షణ అంశాలు కూడా చాలా ముఖ్యం.

**వికసిత భారత్ లక్ష్యం వైపు ప్రయాణం**

ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించడం నిస్సందేహంగా ఒక చారిత్రాత్మక ఘట్టం. ఇది దేశం అపారమైన సామర్థ్యానికి, మన ప్రజల అకుంఠిత కృషికి, ప్రభుత్వ విధానాల సానుకూల ప్రభావానికి నిదర్శనం. ఆర్థికంగా బలపడటం ద్వారా, జి20, క్వాడ్, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై మన వాణి మరియు పలుకుబడి పెరుగుతోంది. "విశ్వగురు" పాత్ర పోషించే దిశగా మనం అడుగులు వేస్తున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి "వికసిత భారత్" (అభివృద్ధి చెందిన దేశం) గా మారాలనేది మన లక్ష్యం. ఈ ప్రగతిని సమ్మిళితంగా, సుస్థిరంగా మార్చడం, ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా మాత్రమే భారతదేశం తన పూర్తి సామర్థ్యాన్ని ఆవిష్కరించి, ప్రపంచ యవనికపై ఒక అగ్రగామి శక్తిగా నిలదొక్కుకోగలదు. మనం ఈ సవాళ్లను అధిగమించి, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని ఆశిద్దాం. ఇది మనందరి కల, మనందరి కృషి.



– **జనక మోహనరావు దుంగ**
**8247045230**

# తల్లిదండ్రుల సేవ జీవితానికి సార్థకత

భారతదేశం సువిశాలమైన ప్రకృతి అందాలకు, పర్వతాలకు,నదులకు జీవరాసులకు పుట్టినిల్లు. ఎన్నో వైవిధ్యమైన సంస్కృతులకు, సాంప్రదాయాలకు పెట్టింది పేరు భారతదేశం. ప్రపంచ దేశాలు సైతం మన రామాయణ, భాగవత భగవద్గీత గ్రంథాలను ఆదరించి అందులో నిర్లిప్తమైన విలక్షణమైన విషయాలను ఆశ్రయించి ఆచరించారు. వేదాల్లో సైతం ఎన్నో విషయాలు విలువలు ఉండటం మన భారతీయులు చేసుకున్న గొప్ప పుణ్యం.ఎన్నో విభిన్నమైన విశిష్టతలు ఉన్న అతి ప్రధానమైనది జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఆరాధించడం వారిపట్ల పూజ్యనీయ భావన కలిగి ఉండటం. కానీ మారుతున్న వైజ్ఞానికత, అభివృద్ధి చెందుతున్న ఆర్థికస్థితి గతులతో పాటు ప్రతి మనిషి విపరీతమైన ఆలోచనల, ఆశలమందు తల్లిదండ్రులను పూర్తిస్థాయిలో పట్టించుకునే వారు ఉన్నారా అనేది ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకో వాల్సిన అంశం.ప్రతి మనిషికి ఈ ప్రపంచాన్ని పరిచయం చేసిన మొదటి బడి తల్లిఒడి. అయితే మనకంటూ ఒక గుర్తింపును తీసుకొచ్చి వ్యక్తిత్వ నిర్మాణాన్ని అందించిన చిరునామా నాన్న. ఎన్నో కష్టాలకు, నష్టాలకు ఓర్చి వారి ప్రతి రక్తబొట్టును చెమట చుక్కలుగా మార్చి కన్నవాళ్ళ ఎదుగుదలకు, ఉన్నతికి అనునిత్యం శ్రమించిన అమ్మానాన్నను పట్టించుకుని పట్టెడు అన్నం పెట్టివారి ప్రశాంతతకు బాటలు వేసే కొడుకులు కూతుళ్లు ఎంతమంది ఉన్నారు? మితిమీరిన పోకడాలతో గతితప్పిన ఆలోచనతో తమ తమ ఎదుగుదల మీద ఉన్న శ్రద్ధ తల్లిదండ్రులను ఆదరించే విషయాలపై లేదనేది చాలా వరకు వాస్తవం. తల్లిదండ్రులను అవసరా నికి వాడి పడేసే వస్తువులుగా చూసే రోజుల్లో మనం ఉన్నామనడానికి సిగ్గుపడాల్సిన అవసరం లేకపోలేదు. నేటి సమాజంలో నలుగురు కొడుకులు ఉన్న కుటుంబాలలో తల్లి దండ్రులను సాదుకపు జీవులుగా ఒక్కొక్కరికి నెలచొప్పున ఆలన పాలన చూసుకునే దౌర్భాగ్యం దాపరిం చింది. తల్లిదండ్రులకు వచ్చే పెన్షన్లకు ఆశపడే కొడుకులు ఉండే దుస్థితి కూడా నేడు కళ్ల ముందు కదలాడుతుంది. బహుళ అంతస్తుల్లో బహుచక్కని ఆనందపు జీవితాన్ని అనుభవించే కొడుకులు అమ్మానాన్నలు మాత్రం వృద్ధాశ్రమాలకు పయనం కడుతున్నారు. నాడు చిన్నతనంలో పిల్లలు చేసే ప్రతి పనికి ఓపికతో ఓర్పుతో కొండంత సహనంతో భరించి అల్లారు ముద్దుగా పెంచి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో మనకంటూ గౌరవాన్ని, విలువను అందించిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కానరాకుండా ఉండడం దారుణం. పురాణాల్లో శ్రవణ కుమారుడు లాంటి కొడుకులు కరువై తల్లిదండ్రులు బతికుం డగానే ప్రతిక్షణం మానసికంగా, శారీరకంగా వేధించి బాధపెట్టే కుమారులు లెక్కలేనంత మంది ఉన్నారని చెప్పవచ్చు. జూల్సాలకు, జూదాలకు, మత్తు మదక ద్రవ్యాలకు బానిసలై మానవత్వం మరిచి అమ్మ నాన్నలను కడతెర్చిన నరరూప రాక్షసులు కూడా ఉన్నారంటే ఆశ్చర్యపోనవసరం లేదు.తల్లిదండ్రులు ఏన్నో అవరోధాలను ఎదుర్కొని రెక్కలు ముక్కలు చేసుకుని సంపాందించిన ఆస్తులు కోసం చివరి ఘడియల్లో చూడ కపోగా కనీసం అంత్యాక్రియాలకు దూరంగా ఉన్న దుస్థితి నేటి సమాజంలో ఉంది. తల్లిదండ్రులను ప్రాణం ఉన్నంతవరకు ప్రాణంగా చూసుకునే కొడుకులు కూతుర్లు ఉన్నారు. అలాంటి వాళ్ళను ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలి.

– **వంశీకృష్ణగౌడ్ బండి, రంగయ్యపల్లి రేగొండ జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
9550837962

# ఆధునిక భారత రూపశిల్పి పండిట్ నెహ్రూ..

**నేడు "జనహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి"**



ఆధునిక భారత రూపశిల్పి, స్వతంత్ర భారత తొలి ప్రధాన మంత్రి, అత్యంత దీర్ఘకాలం పాటు ప్రధానిగా విశేష సేవలు అందించిన జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిత్వం మహోన్నతం, ఆయన చూపిన దారి నేటికీ అనుసరణీయం, అభినందనీయం. పిల్లల్ని అమితంగా ప్రేమిస్తూ, నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని నినదించిన నెహ్రూను బాలలు 'చాచా నెహ్రూ'గా ముద్దుగా పిలుచుకుంటారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన నెహ్రూను ప్రజలు 'పండిట్' అంటూ నోరారా పిలుచుకోవడం నేటికీ అలవాటుగా మారింది, తన పేరుకు ముందు ఇంటి పేరు వలె నిలిచింది. అత్యంత మేధావి, రాజనీతిజ్ఞుడు, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలనాదక్షుడు, న్యాయవాది, దేశానికి మార్గనిర్దేశనం చేసిన నాయకుడు అయిన జవహర్‌లాల్ నెహ్రూ 14 నవంబర్ 1889 రోజున ప్రయాగ్‌రాజ్‌లోని సంపన్న కాశ్మీరీ కుటుంబంలో జన్మించారు.

**తొమ్మిదేళ్ల పాటు జైలు జీవితం:**

ప్రఖ్యాత న్యాయవాది అయిన తండ్రి మోతీలాల్ నెహ్రూ చొరవతో పాఠశాల విద్యను ఇంట్లోనే ట్యూటర్స్ సహాయంతో పూర్తి చేసి, హారో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్య అనంతరం కేంబ్రిడ్జ్ ట్రినిటీ కళాశాలలో నేచురల్ సైన్స్‌లో పట్టాను, లండన్ ఇన్నర్ టెంపుల్ కళాశాల నుంచి బారిస్టర్ డిగ్రీని పొందారు. చదువుల తర్వాత ఏడు ఏండ్లు ఇంగ్లాండ్‌లో గడిపిన నెహ్రూ తిరిగి భారత్‌కు చేరారు. 1916లో కమలా కౌల్‌ను వివాహమాడి 1917లో ఏకైక కూతురు ఇందిరా ప్రియదర్శినికి జన్మనిచ్చారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించిన నెహ్రూ ఆ వృత్తిలో ఏకాగ్రతను పెట్టలేక పోయారు. 1916లో తన కన్న 20 ఏండ్లు పెద్దవాడైన గాంధీని మొదటి సారి కలుసుకున్నారు. తొలి కలయికలో గాంధీ మనసును నెహ్రూలు ప్రభావితం చేయలేక పోయినా, తర్వాత స్వతంత్ర ఉద్యమాల్లో ఆయన ప్రియ శిష్యుడిగా, అప్రకటిత వారసుడిగా మారిపోయారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కార్యదర్శిగానే కాకుండా పలు మార్లు దానికి అధ్యక్షుడిగా సేవలు అందించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి పలు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని పలు మార్లు జైలు పాలైన నెహ్రూ జీవితకాలంలో దాదాపు తొమ్మిది ఏండ్ల పాటు, అనగా 3,259 రోజులు జైలులోనే గడిపారు. అల్మోరా జైలులో ఉన్నప్పుడే తన ఆత్మకథను రచించారు. అందరికీ తెలిసిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా"తో పాటు "గ్లిమ్‌సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ" అనబడే ప్రఖ్యాత పుస్తకాలను రచించారు.

**ఆధునిక భారత రూపశిల్పి:**

15 ఆగష్టు 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత తొలి ప్రధానిగా ఎన్నికై భారతదేశ అభివృద్ధికి గట్టి పునాదులు వేశారు. ప్రపంచ స్థాయి ఐఐటీలు, ఐఐఎంలు, ఏఐఐఎంఎస్ లాంటి పలు ఉన్నత విద్యాసంస్థలను నెలకొల్పారు. శాస్త్రసాంకేతిక విద్య, మహిళా విద్య, ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనలు, లౌకిక/సాంస్కృతిక/మానవీయ/నైపుణ్య/వృత్తిపరమైన విద్యలకు ప్రాధాన్యం ఇస్తూ దేశ యువతకు చక్కటి మార్గాన్ని చూపడంలో కృతకృత్యులు అయ్యారు. 15 ఆగష్టు నుంచి తుది శ్వాస విడిచే వరకు, అనగా 27 మే 1964 వరకు దేశ ప్రధానిగా 16 ఏండ్ల 286 రోజుల పాటు దీర్ఘకాలం సేవలు అందించారు. దేశ విభజన సమయంలో మత ప్రాతిపదికన విభజనలు వ్యతిరేకించిన నెహ్రూను లార్డ్ మౌంట్‌బాటెన్ ఒప్పించగలిగారు. 1962లో సరిహద్దు వివాదాల కారణంగా చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓటమి పాలుకావడాన్ని జీర్ణించుకోలేక మధనపడుతూ తన ఆరోగ్యాన్ని కూడా కోల్పోయారు మన పండిట్ నెహ్రూ. భారత ప్రజాస్వామ్య పటిష్టత, ముందు చూపు కలిగిన పాలన, సామాజిక న్యాయాలే లక్ష్యాలుగా స్వతంత్ర భారత సమగ్రాభివృద్ధికి గట్టి పునాదులు వేసిన జవహర్‌లాల్ నెహ్రూ జీవితం నేటి యువతకు కూడా దారి దీపంగా నిలుస్తున్నది, దేశం కోసం త్యాగాలు చేయమని నినదిస్తున్నది.

**'నెహ్రూ' పేరును 'గాంధీ'గా మార్చుకున్న వైనం:**

స్వాతంత్ర్యం పొందిన తర్వాత ప్రధానిగా సర్దార్ వల్లబాయ్ పటేల్‌ను నాటి కాంగ్రెస్ కోర్ కమిటీ ఎంపిక చేసినప్పటికీ గాంధీగారి చొరవతో జవహర్‌కు ఆ పదవి దక్కడం ఓ చరిత్రగా మిగిలి పోయింది. దేశ విభజన సమయంలో తన ప్రధాని పదవిని పదిల పరుచుకోవడంలో నిమగ్నమైన నెహ్రూ, దేశం పక్షాన పోరాటం చేయడంలో తగిన చొరవ చూపలేదనే విమర్శలను కూడా ఎదుర్కొన్నారు. దేశ చరిత్రను వక్రీకరించి, అసలైన భారతీయతను తెరమరుగు చేయడానికి కృషి చేశారని కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. నెహ్రూ పేరును వదిలి గాంధీ పేరును తమ ఇంటి పేరుగా మార్చుకొని, అసలైన గాంధీ వారసులను తెరమరుగు చేయడంలో సఫలం అయ్యారనే విమర్శలను ఎదుర్కొంటున్నారు. మహాత్మా గాంధీని ముందు పెట్టి, ఆయన మన్ననలు పొంది అప్రకటిత గాంధీ వారసుడిగా పేరు తెచ్చుకొన్న నెహ్రూ కాశ్మీర్ వివాద పరిష్కారం, పిఓకె సమస్యలను ఆదిలోనే పరిష్కరించడంలో విఫలం అయ్యారనే అపప్రథను కూడా మూటగట్టుకున్నారు. ఏది ఏమైనా దేశ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 3,259 రోజుల పాటు జైలులో గడిపిన నెహ్రూ జీవితం మనకు ఆదర్శం. మేధావి, సంపన్న కుటుంబంలోంచి వచ్చిన నెహ్రూ చూపిన పట్టుదల, ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు అనన్య సామాన్యమే కాదు అనుసరణీయం కూడా. 27 మే 2025 రోజున జవహర్‌లాల్ నెహ్రూ 61వ వర్ధంతిని దరుపుకుంటున్న వేళ ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయసాధనకు మనందరం కృషి చేద్దాం, భవ్యమైన దివ్య భారతాన్ని 2047 నాటికి వికసిత్ భారత్‌గా మార్చడానికి మన కూడా సమిధలు అవుదాం, భరతమాత ఒడిలో ప్రశాంతంగా గడుపుదాం.

– **డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# "శనీశ్వర పూజతో అంతా శుభమే"

**వైశాఖ బహుళ అమావాస్య.... శని జయంతి**

**"నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం! ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్" !**

భారతీయుల జ్యోతిష శాస్త్రం ప్రకారం 'శనీశ్వరుడు', నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు మరియు కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్న గ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే 'శని' ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనై: క్రమతీతి అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృధ్ర వాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో 'ఎనిమిది' శనికి ప్రీతికరమయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూపబోతున్నాడో అని నిరూపించడానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమ ధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు వారి వారి కర్మ ఫలములను బట్టి జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపు కుంటారు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు





కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చుచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసుకో లేక, పార్వతీ దేవి తన కుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని బ్రహ్మ వైవర్త తదితరాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాసమాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టు కున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళ్ళు, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినపప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగి పోతాయి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని "ఏలినాటి శని" లేదా "సాడే సాతి" అంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయ కారిగా ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

– **రామకిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# సినిమా రంగం కోసం ప్రత్యేక విధానం

. సినిమా ఇండస్ట్రీ వారితో చర్చించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. సినిమా పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం ఎంతో సహకరిస్తోంది. ప్రస్తుతం సినిమా పరిశ్రమ, ఏపీ ప్రభుత్వం మధ్య నెలకొన్న పరిస్థితులపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. హరి హర వీరమల్లు' మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ విషయం ఎందుకు తెరపైకి వచ్చింది. ఆ టాపిక్ బయటకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి నిర్ణయాన్ని తెలియజేయాల్సింది కదా! ఏడాదిగా ఏపీ ప్రభుత్వం ఏనాడైనా వీరి సినిమాలకు ఇబ్బంది కలిగించిందా? సినీ నిర్మాతలు విడివిడిగా వచ్చి అడిగినా.. టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాం. సమష్టిగా రండి. సినీ పరిశ్రమ సమస్యలు పరిష్కరించుకుందాం. అల్లు అరవింద్‌గారి వ్యాఖ్యలు సహేతుకంగా ఉన్నాయి. ప్రస్తుతానికి థియేటర్ల బంద్ లేదన్నారు కాబట్టి, సమస్య సమసిపోయినట్టేనని అనినారు. త్వరలో సమగ్ర విధానం తీసుకుని వస్తామని అన్నారు. భవిష్యత్తులో ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై కార్యాచరణ అవసరం. పరిశ్రమకు తొలి నుంచి గౌరవమిస్తూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇప్పుడూ చలన చిత్రాభివృద్ధి జరగాలని కృషి చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఆ రోజుల్లోనే ఆయనకున్న పరిచయాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి సినిమా విడుదలకు సదరు నిర్మాతలు నా దగ్గరకు వచ్చి టికెట్ రేట్లు పెంచాలని కోరుతున్నారు. ఏ చిత్రం అయినా బడ్జెట్‌ను చూసి ధరలు పెంచమని అభ్యర్థిస్తున్నారు. మేము సంబంధిత శాఖతో మాట్లాడి చెబుతున్నాం. అందరూ ఓ విషయం అర్థం చేసుకోవాలి. పరిశ్రమకు సంబంధించిన అంశాలు సినిమాటోగ్రఫీశాఖ పరిధిలో ఉన్నప్పటికీ థియేటర్లు, టికెట్ ధరల పెంపును హోంశాఖ ముఖ్య కార్యదర్శి చూస్తారు. సినిమా రంగానికి సహకారం అందించాలని డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ చెబుతూనే ఉన్నారు. తగిన సూచనలు సైతం చేస్తున్నారు. వాటికి అనుగుణంగా టికెట్ ధరల పెంపు విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాం. అయితే, పెంచిన రేట్లపై కొందరు కోర్టుల్లో పిల్ దాఖలు చేస్తున్నారు. దీంతో ప్రతి సినిమాకు ప్రిన్సిపల్ సెక్రటరీ లేక సంబంధిత శాఖకు చెందిన




అధికారులు కోర్టుకు వెళ్లి సమాధానం చెప్పాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రేట్ల పెంపును ఆమోదించడానికి ఇబ్బంది పడుతున్నా.. సినిమా పరిశ్రమకు సహకరించాలనే ఉద్దేశంతో ఏడాది కాలంగా అనుమతులు ఇస్తున్నాం. అయితే, కొంతమంది 'మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం, బయట వారు ఎవరూ రావొద్దు' అంటున్నారు. అది అహంకార పూరితంగా అనిపిస్తోంది. ఎవరి ప్రోద్బలంతో ఇలా అంటున్నారో తెలియదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అగ్ర హీరోలందరినీ పిలిచి ఏ విధంగా అవమానించిందో అందరం చూశాం. అప్పుడు మంత్రులుగా పనిచేసిన వారు ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు- మాట్లాడుతున్నారు. 'సినిమా అనేది వ్యాపారమని, దానికి సంబంధించిన నిర్ణయాలు వాళ్లే తీసుకుంటారు' అని అంటున్నారు. అప్పుడు వీరేరు చేసిన నిర్వాకాలు ఏంటో అందరికీ తెలుసు. సినిమాకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ సహకారం ఏదో ఒక స్థాయిలో కచ్చితంగా ఉంటుంది. ఆ మాజీ మంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే.. అసలు మానవత్వం ఉందా?అనిపిస్తోంది. ఒక పోరాట యోధుడి కథతో రూపొందిన చిత్రం 'ఫ్లాప్ మూవీ' అంటున్నారు. సినిమా విడుదల కాకముందే స్టేట్‌మెంట్ ఇచ్చారంటే.. ఆయన ఎంతమంది కుటుంబాలతో ఆడుకున్నాడో అర్థమవుతోంది. బాధ్యత కలిగిన మంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇవి? ఎదుటి వ్యక్తి చనిపోవాలని కోరుకోవడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నావా? అసలు నీకు మానవత్వం ఉందా? ఇలాంటి వారే 'జంతు సమాన.. మూర?త్వానికి నమూనా..' అని జంధ్యాలగారు ఎప్పుడో చెప్పారు. ప్రజలందరూ వీరి చర్యలను గమనిస్తున్నారని మంత్రి అన్నారు. సినిమా రంగానికి సహకరిస్తున్నప్పుడు వీరేరు వచ్చి కలిస్తే సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాం. కలవటం, కలవకపోవటం వారి విజ్ఞతకే వదిలేశాం. వారు రాలేదని మేమెప్పుడైనా సినిమాలను అడ్డుకున్నామా? మనందరం కలిసి సమస్యలు పరిష్కరించుకుందామని నేను లేఖరాశాను. సినిమా ఇండస్ట్రీకి ఒక పాలసీ తీసుకొద్దామని అంటున్నాం. ఎగ్జిబిటర్లకు సమస్యలు ఉన్నాయి. సింగిల్ థియేటర్ల వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటివి పరిష్కరించుకోవడానికి ఓ విధానం తీసుకొస్తామని చెబుతున్నాం. అలాగే మల్టీప్లెక్స్‌లో టికెట్, తినుబండారాల ధరలపైనా విధి విధానాలు రూపొందించ బోతున్నాం. ఇందుకు సంబంధించి విచారణకు ఆదేశించాం. నివేదిక వచ్చిన తర్వాత దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం.

గత ప్రభుత్వంలా కక్షసాధింపు చర్యలు మాత్రం ఉండవని కందుల దుర్గేష్ అన్నారు. మమ్మల్ని కలవ లేదని ఏరోజూ తెలుగు సినిమా నిర్మాతల్ని తాము ఇబ్బంది పెట్టలేదని ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సినీ ప్రముఖులు కలవలేదని తాము ఎప్పుడైనా పరిశ్రమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నామా? అని ప్రశ్నించారు. హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ ముందు ప్రపంచంలో థియేటర్లో బంధు అనే విషయం ఎందుకు బయటకు వచ్చిందన్నారు. సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడిరది స్పష్టమైన వైఖరి అని పేర్కొన్నారు. సినిమా విషయాలపై పరిజ్ఞానం లేని వారు మాట్లాడుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ ఫైర్ అయ్యారు. ఏపీ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి, సినీ రంగానికి సంబంధించి ఇటీవల చోటుచేసుకున్న పలు పరిణామాల గురించి మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. కొందరి మాటలు అహంభావపూరితంగా ఉన్నాయి. ప్రతిసారీ ఎవరో ఒకరు టికెట్లు- పెంచమని వస్తున్నారు, మేం ఓకే చేస్తున్నాం. ఆ వెంటనే ఎవరో ఒకరు కోర్టుల్లో పిల్ వేస్తున్నారు.

అధికారులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అయినా మేం సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం మేం రేట్లు- పెంపునకు అనుమతిస్తున్నాం' అని అన్నారు. తెలుగు సినిమా పెద్దలు ఏపీ ప్రభుత్వాన్ని కలుస్తారా లేదా అనేది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాం. మమ్మల్ని కలవలేదని ఏరోజూ తెలుగు సినిమా నిర్మాతల్ని ఇబ్బంది పెట్టలేదు. సినిమా టికెట్ల రేట్లకు సంబంధించి శాశ్వత విధానాన్ని ఏపీ ప్రభుత్వం రూపొందించబోతుంది. హరిహర వీరమల్లు విడుదలకు ముందే బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి వచ్చింది. బంద్ అనే విషయం ముందే తెలిసినా ఫిల్మ్ ఛాంబర్ ఎందుకు స్పందించలేదు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ముందుగానే స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఏపీ ప్రభుత్వాన్ని కలవాల్సిందని నిర్మాత అల్లు అరవింద్ ఇప్పుడు చెప్పడం హర్షణీయం. ఈ వ్యవహారం నుంచి వైసీపీ లబ్ధి పొందాలని చూస్తుందని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.

# మహానాడుకు నేతల సిద్ధం

### -భారీగా తరలి రావాలన్న జివి

**.గుంటూరు,మే 26(నినాదం న్యూస్):** కడపలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అందుకు ముఖ్య నేతలు, కార్యకర్తలు బయలుదేరాలని గుంటూరు టిడిపి నేత, ఎమ్మెల్యే జివి ఆంజనేయులు పిలుపునిచ్చారు. మహానాడు సన్నాహక కార్యక్రమంలో భాగంగా టీడీపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన వలన రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి గానే అసెంబ్లీలోకి అడుగుపెడతానన్న ఆయన శపథం నెరవేరిన క్రమంలో అధికారం దక్కించుకున్న తరవాత జరుగుతున్న తొలి సభ కావడంతో అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. సమస్యలపై మహానాడులో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# మహానాడును విజయవంతంచేయాలి

**.కడప,మే26(నినాదం న్యూస్):** కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రైల్వేకోడూరు ఇనచార్జ్, కుడా ఛైర్మన ముక్కా రూపానందరెడ్డి పిలుపునిచ్చారు. కడపలో మహానాడు వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానాడు ఏర్పాట్లు- చివరి దశకు చే రుకున్నాయన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి మహానాడుకు పదివేల మంది కార్యకర్తలు తరలి వెళ్లేలా ప్రణాళిక రూపొందించామన్నారు. కడపలో జరిగే టీడీపీ మహానాడును విజయవంతం చేయడంతోపా టు- కడప సత్తాచాటాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.జయనాగేశ్వరరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు.మహానాడుకు జనసమీకరణతో పాటు- టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులను చైతన్య పరచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీ కడపలో జరుగబోయే మహానాడును సుమారు వెయ్యి వాహనాల్లో 25 వేల మంది జనసమీకరణతో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్, ఉమ్మడి కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన ఎర్రగుండ్ల జయప్రకాష్, రాష్ట్ర తెలుగు యువత మాజీ అధ్యక్షుడు కట్టాబాలాజీనాయుడు, ఎస్సీ కార్పొరేషన రాష్ట్ర డైరెక్టర్ దుద్యాల అనితదీప్తి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కడప మహానాడుకు సర్వం సిద్ధం

**.కడప,మే26(నినాదం న్యూస్):** రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళి లో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియ జేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత', రెండోదైన 'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు. రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు. అనంతరం ఆరు సూత్రాల్లో మూడోదైన 'తెలుగుజాతి- విశ్వఖ్యాతి', నాలుగోదైన 'స్త్రీ శక్తి', ఐదో అంశం 'సామాజిక న్యాయం - పేదల ప్రగతి', చివరిదైన 'అన్నదాతకు అండ'గాపై చర్చించి, తీర్మానాలు చేస్తారు. సాయంత్రం 5.30కు పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం, అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. మూడో రోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 5 లక్షలమందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తారు. ఇదిలావుంటే ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో మహానాడు పనులకు అంతరాయం ఏర్పడింది. ప్రాంగణమంతా బురదమయంగా మారింది. వేదిక వద్దకు నీరు వచ్చింది. వర్షం ఆగిపోయిన వెంటనే పనులు చేపట్టాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. మహానాడు వేదిక దాదాపు పూర్తయింది. సువిశాల మైదానంలో తొలి రెండురోజులు ప్రతినిధుల సభ, చివరిరోజు బహిరంగ సభ, భోజనశాల, ముఖ్యమంత్రి సభ, ఆయన క్యాంపు కార్యాలయం ఇలా అన్నింటినీ సిద్ధం చేశారు. ప్రతినిధుల సభా వేదికపై దాదాపు 450 మంది కూర్చోనే విధంగా 164 అడుగుల వెడల్పున, 510 అడుగుల పొడవుతో నిర్మించారు. కింద 25వేల మంది కూర్చుని చర్చించేలా ఏర్పాట్లు- చేశారు. ఇప్పటికే పలువురు మంత్రులు కడప చేరుకున్నారు.

# నేటినుంచి టిడిపి మహానాడు

.కడప : మాజీ సిఎం వైఎస్ జగన్ ఇలాఖాలో టిడిపి మహానాడుకు అంతా సిద్ధం అయ్యింది. గత ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపి, అధికారం వచ్చిన తరవాత జరుగుతున్న తొలి మహానాడు కావడంతో శ్రేణులు మంచి ఊపులో ఉన్నారు. వాతావరణం కూడా చల్లబడడం కలసివచ్చే అంశం.మహానాడు మే ఎండల్లో జరగడంతో ఉక్కపోతలు ఉండేవి. ముందే రుతుపవనాలు రావడంతో ఇప్పటికే వాతవారణం చల్లబడిరది. దీంతో కడపలో ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 27, 28,29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తున్నది. అందుకు అవసరమైన ఏర్పాట్లకు ఆ పార్టీ శ్రీకారం పలికింది. తొలిరోజు జరిగే ప్రతినిధుల సభ జరుగనుంది. మహానాడు సవిరీపిస్తుండటంతో కడపలో పసుపు పండగ వాతావరణం నెలకొంది. నగరాన్ని పసుపుమయం చేసే ప్రయత్నాల్లో స్థానిక టీడీపీ నేతలు ఉన్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు, కూడళ్లతోపాటు పాత బైపాస్ రోడ్డు ప్రాంతాలను తోరణాలు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. మహానాడు జరిగే ప్రాంగణం సవిరీప ప్రాంతాలన్నింటినీ హోర్డింగ్‌లతో నింపేశారు. అధికారం దక్కడంతో మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. తొలిరోజు ప్రతినిధుల సభతోపాటు రెండవ రోజు సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా తదనుగుణ ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజులకుపైగా ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతుండగా అవి తుదిదశకు చేరుకున్నాయి. మంగళవారం నుంచి జరగబోయే టీడీపీ




మహానాడుకు మంత్రులు కడపకు బయలుదేరి వెళ్తున్నారు. ఇప్పటికే చేరుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు ప్రాంగణం వద్ద స్వయంగా పనులు చేపట్టారు. పార పట్టుకుని మట్టి పనులు చేసిన మంత్రి.. తాను ఒక కార్యకర్తనే అనే విషయాన్ని చాటుకున్నారు. వర్షం వల్ల మహానాడు ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీర్‌గా ఉన్న మంత్రి నిమ్మల.. ఈ విషయాన్ని గమనించి స్వయంగా పార పట్టి సభా ప్రాంగణంలో మట్టిని చదును చేశారు. మరోవైపు మంత్రి సవిత కూడా సైకిల్‌పై మహానాడుకు బయలుదేరారు. పార్టీ కార్యకర్తలతో కలిసి సైకిల్ తొక్కుతూ బయలుదేరారు మంత్రి. 44 మంది తెలుగు దేశం కార్యకర్తలతో పెనుకొండ నుంచి కడపకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి మంత్రి సవిత సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వైజంక్షన్ వరకు దాదాపు రెండు కిలో విరీటర్ల మేర మంత్రి సైకిల్ తొక్కారు. మరోవైపు కడప జిల్లాలో మహానాడు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంత్రి నారా లోకేష్ మహానాడు వద్దకు రానున్నారు. అంతేకాకుండా ఇప్పటికే మంత్రులు, టీడీపీ నేతలు కడపకు చేరుకున్నారు. మంగళవారం కడప మహానాడుకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు. నేటి నుంచి మూడు రోజుల మహానాడు జరుగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు- చేశారు. కడప జిల్లాలో తొలిసారి జరుగుతున్న మహానాడు కోసం నగరంలో భారీగా స్వాగత తోరణాలను ఏర్పాటు- చేశారు. ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు మొదలుకానుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరుగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. అలాగే రెండో రోజు ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించనున్నారు. ఆరు సూత్రాల్లో మిగిలిన నాలుగు సూత్రాలపై చర్చించి, తీర్మానాలు చేయనున్నారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం తరువాత.. అధ్యక్షుడు ప్రసంగించనున్నారు. ఇక చివరి రోజు భారీ బహిరంగ సభను ఏర్పాటు- చేశారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది రానున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్ది పూణే 411035, కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, పూణే-అహ్మద్ నగర్ రోడ్ ఆఫ్, విమన్ నగర్, పూణే 411014, బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, కొండూరి స్క్వేర్ డినెం. 36714, కొండూరి వీధి, ఇన్నీస్ పేట్ రాజమండ్రి-533102. అధీకృత అధికారి వివరాలు: పేరు: యెండూరి కుమార్, లీగల్ మేనేజర్, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ-మెయిల్ ఐడి: yenduri.kumar@bajajfinserv.in మొబైల్ నెం. +91 7799468198.

అనుబంధం-4-ఎ (రూల్ 8 (6)లోని నిబంధనలను చూడండి)
SARFAESI చట్టం 2002 కింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం

ఈ నోటీస్ ద్వారా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తనఖాదారు(లు)కు తెలియజేయునది ఏమనగా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL") వద్ద తనఖా పెట్టబడిన దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి, చట్టంలోని నిబంధనల క్రింద దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని, దిగువ తెలిపిన మొత్తము మరియు వర్తించు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు వగైరా రాబట్టు కొనుటకు వేలం ద్వారా విక్రయించబడును. క్రింద వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ ("ది రూల్స్") యొక్క రూల్ 8 & 9 ప్రకారం క్రింద వివరించిన బకాయిల రాబట్టుకొనుటకు "ఎలా ఉన్నది అలానే, ఏది ఎలా ఉన్నదో అది అలానే(( మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును.

ఇ-వేలం యొక్క వివరాలు

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. రవి కిషోర్ రెడ్డి కేరాఫ్ అబ్బులు రెడ్డి నివాసం: 1-66 వేములూరు గ్రామం కొవ్వూరు మండలం వేములూరు పశ్చిమ గోదావరి ఆంధ్ర ప్రదేశ్ 534250 మరియు ఆర్ఎస్ నెం. 75/2ఎ డి.నం. 1-68 అసెస్మెంట్ నెం. 63 వేములూరు గ్రామం వేములూరు గ్రామ పంచాయితీ ప్రాంతం కొవ్వూరు మండలం కొవ్వూరు పశ్చిమ గోదావరి ఆంధ్ర ప్రదేశ్-534250. 2. ప్రతిభ బండి కేరాఫ్ భర్త ఆర్.రవి కిషోర్, నివాసం: 1-66 కొత్తపేట వేములూరు పశ్చిమ గోదావరి ఆంధ్రప్రదేశ్ 534250 సంప్రదింపు నం. 9676921687 ఇ-మెయిల్ ఐడి: vicky2280amc@gmail.com |
| రుణ ఖాతా నెంబర్ | P467PB05117502 |
| సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | నోటీసు తేదీ 06.06.2024 డిమాండ్ మొత్తం రూ.39,70,580/- |
| 26.05.2025 నాటికి బకాయి మొత్తం | రూ. 45,71,534.63/- (రూపాయలు నలభై ఐదు లక్షల డెబ్బై ఒక వేల ఐదు వందల ముప్పై నాలుగు మరియు పైసలు అరవై మూడు మాత్రమే) |
| స్థిరాస్తి వివరణ | ఆంధ్ర ప్రదేశ్- 534350, పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు ఎస్ఆర్ఓ, కొవ్వూరు మండలం, వేములూరు గ్రామ పంచాయతీ ఏరియా, వేములూరు గ్రామం, అస్సెస్మెంట్ నెం. 63, డి.నెం. 1-68, ఆర్ఎస్ నెం. 75/2ఎ మరియు కామన్ ఏరియాలలో దామాషా వాటాతో (411 చ.గ.ల విస్తీర్ణము గల ఏరియా) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు-స్థలం మరియు ఇల్లు కూచిపూడి సూర్యారావుకి చెందినది, పశ్చిమం- ప్రహరీ గోడ ముళ్లపూడి రంగారావుకి చెందినది, ఉత్తరం-పంచాయతీ రోడ్డు, దక్షిణం-స్థలం ముళ్లపూడి రంగారావుకి చెందినది. |
| రిజర్వ్ ధర రూ.లలో | రూ. 39,84,058.96/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఎనభై నాలుగు వేల యాభై ఎనిమిది మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) |
| బయానా | రూ.3,98,405/- (రూపాయలు మూడు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల ఐదు మాత్రమే) |
| ఇ-వేలం తేదీ & సమయం | 13/06/25 న ఉ. 11.00 గం.ల నుండి మ. 1.00 గం.ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| బయానా దాఖలుకు ఆఖరి తేదీ | 12/06/2025 |
| బిడ్ పెరుగుదల మొత్తం రూ.లలో | రూ.25,000/- |
| సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు | తెలియదు |
| ఆస్తి తనిఖీ తేదీ | 27/05/25 నుండి 12/06/25 వరకు పని దినాలలో ఉ. 9.30 గం.ల నుండి సా. 5 గం.ల మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో. |

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూల్ చేసిన తేదిన వేలం ఏదేని కారణముచేత విఫలమైనచో, అప్పుడు సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం రూపములో సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేసుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ ముందుకు సాగెదరు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://bankauctions.in మరియు https://www.bajajfinserv.in/sarfaesi-auction-notices లింక్‌ను రెఫర్ చేయగలరు.

తేదీ: 26.05.2025 బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రదేశం:- పూణే అధీకృత అధికారి



UNITY Small Finance Bank
**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయము : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ- 110057
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

డిమాండ్ నోటీస్ సెక్షన్ 13(2) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) లోని నిబంధనల క్రింద.

రూల్ 3తో చదవుబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను నోటీసు(ల)లో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేచబడలేదు, అందువలన సదరు నోటీసు(ల)ను సర్వీసు యొక్క ప్రత్యామ్నాయ విధానము అనగా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(ల)కు అందజేయబడుతుంది.

| క్ర.సం | రుణ ఖాతా వివరాలు | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|
| 1. | రుణగ్రహీత(లు) పేరు: 1) దారెల్లి బుజ్జి (రుణగ్రహీత & తనఖాదారు) 2) దారెల్లి రామారావు (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 25/09/2023 రుణ ఖాతా నెం. USFB-VJWLOAN000005012973 రుణ మొత్తం: రూ. 15,43,254.00/- ఎన్‌పిఎ తేదీ: 05/05/2025 డిమాండ్ నోటీసు తేదీ: 12/05/2025 (15/05/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: 09/05/2025 నాటికి రూ. 15,94,409.24/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | నందిగామ సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, నందిగామ మండలం, నందిగామ గ్రామం & నగర పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 396/2లోని అసెస్మెంట్ నం. 1145008275, డోర్ నం. 40-20-1 గల ఆర్‌సిసి భవనంతో పాటు 0.05 సెంట్లు లేదా 242.0 చదరపు గజాల విస్తీర్ణము గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: దారెల్లి ఆనందరావు ఆస్తి పశ్చిమం: పంచాయతీ రోడ్డు ఉత్తరం: పంచాయతీ రోడ్డు దక్షిణం: సోంపోగు భూషి ఆస్తి |
| 2. | రుణగ్రహీత(లు) పేరు: 1) రామకృష్ణ డైరీ ఫార్మ్ (రుణగ్రహీత) 2) చింతల రామకృష్ణ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) చింతల దీప్తి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 28/05/2023 రుణ ఖాతా నెం. USFB-VJWLOAN000005009919 రుణ మొత్తం: రూ. 30,48,253/- ఎన్‌పిఎ తేదీ: 05/05/2025 డిమాండ్ నోటీసు తేదీ: 12/05/2025 (15/05/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: 09/05/2025 నాటికి రూ. 30,10,346.52/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | రేపల్లె సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, నాగారం మండలం, నాగారం గ్రామం & గ్రామ పంచాయతీ, డి.నెం. 202/3లోని ప్లాట్ నెం.10 గల అసెస్మెంట్ నం. 1364, ప్రస్తుత డోర్ నెం. 5-13ఎ, డోర్ నెం. 3-25 సమీపాన గల 164.0 చ.గ.ల విస్తీర్ణము గల స్థిరాస్తి యావత్తు. ఉన్నవి: ఆస్తి సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 15.0 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం: ప్లాట్ నెం: 11.0 అడుగులు ఉత్తరం: ఎన్. విజయ లక్ష్మి ప్లాట్ నెం.9 యొక్క ఆస్తి దక్షిణం: ఎం. కోటేశ్వరరావు ఆస్తి |
| 3. | రుణగ్రహీత(లు) పేరు: 1) వెంకటేశ్వర రావు డైరీ ఫామ్ (రుణగ్రహీత) 2) జన్నిగొర్ల వెంకటరవమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) జన్నిగొర్ల పెద్ద వెంకటేశ్వరరావు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 13/06/2023 రుణ ఖాతా నెం. USFB-VJWLOAN000005010421 రుణం మొత్తం: రూ. 20,39,532.00/- ఎన్‌పిఎ తేదీ: 05/05/2025 డిమాండ్ నోటీసు తేదీ: 15/05/2025 (16/05/2025న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: 07/05/2025 నాటికి రూ.20,49,312.24/- మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు | కంచికర్ల సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా, కంచికర్ల మండలం, వేములపల్లె గ్రామం & గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 53-64, అస్సెస్మెంట్ నెం. 87, ఆర్‌సిసి దాబా డోర్ నెం. 2-36తో పాటు 342.0 చ.గ.ల విస్తీర్ణము గల స్థిరాస్తి యావత్తు. ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: జె. పెద్ద వెంకటేశ్వరరావు ఆస్తి పశ్చిమం: జె. పెద్ద వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్డు దక్షిణం: పంచాయతీ సిమెంట్ రోడ్డు కొలతలు 342.0 చ.గ.ల ఆస్తి. |

(60) రోజులలో పైన తెలిపిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని నిబంధనల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయుటకు దిగువసంతకందారు ముందుకు సాగెదరు. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులలో దేనినైనా బదిలీచేయుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు. ఈ నిబంధనను ఉల్లంఘించినచో చట్టం క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీస్ కాపీ రుణగ్రహీత(లు) కోరినట్లయితే దిగువంతకందారు వద్ద లభ్యమగును, వాటిని ఏదేని పని దినమున వద్ద కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ సం/- (అధీకృత అధికారి)
తేది: 27.05.2025 యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# గోదావరిలో 8మంది యువకుల గల్లంతు

.కోసం గోదావరి నదిలో దిగారు. లోత్కెన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతుకాగా.. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంత్కెన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. ఓ పెళ్లికి హాజరు అయ్యి తిరిగి వెళ్తుండగా.. గోదావరిలో సరదాగా గడపడానికి వెళ్లారు స్నేహితులు.. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన స్నేహితులు.. సవిరీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.. మొత్తం 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగగా.. వీరిలో ఎనిమిది మంది గల్లంతు అయ్యారు.. వీరిలో కాకినాడకు చెందిన నలుగురు శేరుల్లంకకు చెందిన మహేష్‌లు ఉన్నారు.. దీంతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు..ఎనిమది మంది యువకులు గల్లంత్కెన ఘటనపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .. గల్లంత్కెన యువకుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అన్నారు.. యువకుల గల్లంతుపై అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.. బాధిత కుటుంబాలకు ధ్కెర్యంగా ఉండాలని అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ ధ్కెర్యం చెప్పారు..

# ఇందిరమ్మ లబ్ధిదారుల గృహ నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

**ఆళ్లపల్లి మే 26 (నినాదం న్యూస్ ):** సోమవారం మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు రాయపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పెండకట్ల పాపారావు తండ్రి మాజీ సర్పంచ్ పోతయ్య మృతిచెందారని సందర్భంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు అనంతరం రాయపాడు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించారు గృహ నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని ఆయనకు సంబంధించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం ఇంటి గోడల నిర్మాణం జరగడంలేదని అధికారుల పర్యవేక్షణ లోపించింది అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహాలు నాణ్యత లోపంతో నిర్మించడం వల్ల ముందు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు తలెత్తుతాయని అధికారులు నిర్మాణాలను దగ్గరుండి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్ మాజీ ఎంపీటీసీ పడిగా సమ్మయ్య భరత్ గుండాల నాయకులు ఖదీర్ కిరణ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# దైవమార్గం ఒక్కటే సరైంది

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) :** ప్రశాంత జీవనానికి దైవమార్గం ఒక్కటే సరైనదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ లో ఉన్న ఉమా మహేశ్వర స్వామి ఆలయం 25వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. హిందువులుగా ప్రతి ఒక్కరు ఐక్యతతో మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ భావి తరాలకు వాటిని అలవాటు చేయాలని సూచించారు. హిందూ దేవాలయలపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించాలని, దెబ్బతిన్న ఆలయాల పునః నిర్మాణానికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయాల అభివృద్ధికి తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రకటించారు. అనంతరం దేవాలయ ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, ధన్ పాల్ దత్తాత్రి మాస్టర్ శంకర్, లాభిశెట్టి శ్రీనివాస్,రామ్ స్వరూప్ దాలియా, కమల్ ఇనానీ తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా తప్పిన పెను ప్రమాదం



**వైరా మే 26 (నినాదం న్యూస్):** వైరా మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్లో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టి ప్రధాన రహదారి రిపై పల్టీ కొట్టింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఏపీలోని కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం అర్జీ కొత్తూరు గ్రామానికి చెందిన మన్యం సత్యనారాయణ, దేవప్రసాద్‌లు కారులో హైదరాబాద్ వెళ్తుండగా వైరా పాత బస్టాండ్ సెంటర్లో కారు అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఈప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. గాయపడ్డ వారిని అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. దీంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని అక్కడ చూసిన వారందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరామర్శ

**నిజామాబాద్ ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్):**నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్వ గంగారాం (గంగారెడ్డి ) ఇటీవల మరణించడంతో సోమవారం రోజున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కోర్వ గంగారామ్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సాలుగారి సాయన్న తల్లి భూలక్ష్మి ఇటీవల మరణించడంతో సోమవారం రోజున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సాలుగారి సాయన్న కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్, ఎ ఎం సి డైరెక్టర్లు రాజలింగం,బాగా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కోర్వ రాజేంద్రప్రసాద్ , మాజీ కార్పొరేటర్ కోర్వ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు అగ్నిప్ర మాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల పట్ల హాస్పిటళ్లలో భద్రతా చర్యల అమలును పరిశీలించేందుకు సంయుక్త బృందం తనిఖీలు చేపట్టింది. తెలంగాణలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖలు సోమవారం ప్రైవేట్ ఆసుపత్రులలో తనిఖీలు చేపట్టాయి. ప్రుడెన్స్ హాస్పిటల్, తక్ష్ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ లో బృందం ప్రతి హాస్పిటల్ లో చెక్ లీస్ట్ ఆధారంగా పరిశీలనలు జరిపింది. తనిఖీల్లో కొన్ని లోపాలు గుర్తించబడ్డాయి. ముఖ్యంగా అగ్నిప్రమాద నివారణ పరికరాల నిర్వహణ, అత్యవసర నిష్క్రమణ మార్గాల నిర్దిష్టత, సిబ్బంది అవగాహనలో లోపాలు ఉన్నట్టు గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రులలో గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేసి, అగ్నిప్రమాద భద్రతా నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. నగర సిఐ శ్రీనివాస్ రాజు, ఆగ్నిమాపకశాఖ అధికారి పరమేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటి డియంహెచ్ఓ డాక్టర్ అంజన లు తనిఖీలు నిర్వహించారు.

## 1న వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్య శిబిరం



**వైరా మే 26 (నినాదం న్యూస్)** వైరాలోని తల్లాడ రోడ్ లో ఉన్న సాకేత్ కృష్ణ హాస్పిటల్ లో జూన్ 1న వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉబ్బిన నరాలతో బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాకేత్ కృష్ణ హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. జూన్ 1 ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యా హ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా, మే 26 (నినాదం న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున రైతులకి పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తుంది. సోమవారం 50%తో పచ్చిరొట్ట విత్తనాలను జీలుగులు జనుములు పిండి పెసర తదితర విత్త నాలను సబ్సిడీతో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,టౌన్ అధ్యక్షు లు ఏదునూరి సీతారా ములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపుడి రోశయ్య,శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్ కట్ల సంతోష్, నాగన్న బోయిన కృష్ణ, కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు, పాలేటి నరసిం హారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్ రాయల పుల్లయ్య, ఏడుకొండలు



కొప్పురావూరు శబరి, చార్లెస్,శంకర్ రాజు, తెల్లూరి విరయ్య, అగ్రికల్చర్ అధికారులు ఏడిఏ కరుణ శ్రీ, ఏవో ముజాఖాన్ ఏఈఓ సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా విజయవంతం

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి



**వైరా, మే 26 (నినాదం న్యూస్)** ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ శనివారం నాడు జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతం అయిందని. అందులో భాగంగా సెవెంత్ నుంచి డిగ్రీ బీటెక్ బి ఫార్మసీ ఐటిఐ ఎం ఫార్మసీ ఇంటర్ డిగ్రీ తదితరు చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పిం చే కార్యక్రమంలో భాగంగా 90 కంపెనీలతో మెగా జామ్ మేళా ఏర్పాటు చేశామని దానికి గాను. ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగులకి కల్పించిన అవకాశానికి ఆన్లైన్ ద్వారా 9400, ఆఫ్లైన్ ద్వారా 3000 వేల మొత్తం 12400 నిరు ద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.శనివారం జరిగిన మెగా జాబ్ మేళాలో హాజరైనాయి 8889 మంది ఇంటర్వ్యూకి హాజరైనారు .అందుకు మొదటి విడతగా 2504 కి ఆరోజు విడతగా నియమక పత్రాలు అందజేశారు. రెండవ విడత గా 1540 మంది నియమితులయ్యారు మొత్తం 4040 మందికి నియమించటం జరిగింది. అందుకు ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ నాయకు లకు అధికారులకు నియోజకవర్గస్థాయి అధికారులకు గ్రామ అధికారులకు పోలీసు వారికి లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. వచ్చినవారికీ కమిటీ నియమించి వచ్చినా నిరుద్యోగులకు వారి వెంట వచ్చిన తల్లిదండ్రులకు మజ్జిగ, వాటర్, భోజనం వసతి కల్పించినారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, రాంపుడి రోశయ్య,శీలం చంద్రశేఖర్ రెడ్డి,పాణితి శీను, నర్మనేని అశోక్ కట్ల సంతోష్,నాగన్న బోయిన కృష్ణ ఎన్నా ఇక్కడ కోటారెడ్డి, ధర్నా రాజశేఖర్, చింతనపు రాంబాబు పాలేటి నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సూరంపల్లి రామారావు, మంగీలాల్ రాయల పుల్లయ్య, ఏడుకొండలు కొప్పురావూరు శబరి, రావూరి అజయ్, చార్లెస్,శంకర్ రాజు, తెల్లూరి విరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు జైలు





**నిజామాబాద్ ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) :**నగరంలోని వన్ టౌన్ పరిధిలో మధ్య రాత్రి వ్యాపార సమయం దాటిన తర్వాత కూడా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించిన ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు వన్ టౌన్ ఎస్ఎచ్ఓ రఘుపతి తెలిపారు. నగరంలోని వీక్లీ బజార్ లోని రెయిన్ బో బార్ యజమాని చింతకాయల రాజేందర్, బోదన్ రోడ్డులోని వైష్ణవి టిఫిన్ సెంటర్ యజమాని గుండె రాజు రాత్రి సమయంలో నిర్ణీత సమయం తర్వాత కూడా తమ వ్యాపారాలు కొనసాగిం చారు. దీంతో వీరిని అరెస్ట్ చేసి స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి ముందు హాజరు పరిచారు. జడ్జి వీరికి ఒక రోజుల జైలు శిక్ష విధించారు. కోర్టు ఉత్తర్వుల నిమిత్తం వీరిని జైలుకు తరలించారు.

# ధాన్యం కొనుగోలు చేయకుంటే ఉద్యమిస్తాం

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి

**నిజామాబాద్ ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) :** రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయని పక్షంలో ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి అన్నారు. మొలకెత్తిన ధాన్యాన్ని ప్రదర్శిస్తూ నాయకులు, రైతులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ రైతన్నల బాధలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. జిల్లాలో ఇప్పటి వరకు 8.60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, ఇంకా 3లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం రోడ్లపైనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం మొలకెత్తుతోందని అన్నారు. "రైతన్న పండించిన మొల్కత్తు వడ్లను తీసుకోకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం చేతులెత్తేయడం మానుకుని, తక్షణమే వడ్లను కొనుగోలు చేయాలి. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని దినేష్ పటేల్ హెచ్చరించారు."వడ్లు పండింది, కానీ అమ్ముకునే ఆశ లేదు. దారి లేదన్న భావనలో ఉన్నాం. ప్రభుత్వానికి గిట్టుబాటు ధర లక్ష్యం కాదు, రైతన్న జీవితం విలువలేనిదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల



శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీశ్ రెడ్డి, శంకర రెడ్డి, నాయిడి రాజన్న, జనార్దన్ రెడ్డి, బొబ్బిలి వేణుగోపాల్, గిరి, అమందు విజయ్ కృష్ణ, శివునూరి భాస్కర్, శ్రీధర్ గుప్తా, మఠం పవన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏసీ ఢీకొని మహిళ మృతి



**వైరా మే 26 (నినాదం న్యూస్)** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకా నగర్ కి చెందిన పదిమల లక్ష్మీ( 54) అనే మహిళ కూరగాయలు తీసుకొని వెళు తుండగా ఖమ్మం నుంచి తల్లాడ వైపు వస్తున్న టాటా ఎసి ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఢీకొనడంతో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. పదిమాల లక్ష్మి కుమారుడు నాగర్జునా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కి తరలించారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారీ ర్యాలీ



**వైరా మే 26 (నినాదం న్యూస్) :** సోమవారం వైరా పట్టణం పాత శివాలయం రోడ్డు నుండి కొత్త బస్టాండ్ వరకు. ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాలు విజయవంతం సాధించినందుకు భారత సైన్యానికి మద్దతుగా భారీ ర్యాలీ ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ బండారు నరేష్ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వైరా నియోజవర్గానికి చెందిన ప్రముఖులు రాజకీయ నాయకులు వైద్యులు టీచర్స్ మేధావులు విద్యార్థులు అన్ని రకాల అని వర్గాలు చెందిన జాతివాదులందరూ ఈ కార్యక్రమంలో మువెన్న జెండాలతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వర రావు, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, వైరా రూరల్ అధ్యక్షులు దోసపాటి కళ్యాణ్, జూలూరుపాడు అధ్యక్షులు భూక్య రమేష్, కొవ్వూరు నాగేశ్వరావు, బండారు భాస్కర్, లక్ష్మీ నరసయ్య, కాపా మురళీకృష్ణ, టిడిపి నాయకులు చెరుకూరి చలపతి, కిలారు సురేందర్, మన్నేపల్లి ప్రదీప్ సిపిఐ నాయకులు మిట్టపల్లి రాఘవులు మరియు చుట్టుపక్క గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసినారు.

## శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్





**నిజామాబాద్ ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్):**శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజామా బాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్‌లో నేషనల్ మార్ట్ వెనుకాల శ్రీ చైతన్య (సీబీ ఎస్ఈ) పేరుతో విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని శ్రీ చైతన్య స్కూల్ బిల్డింగ్ ముందట ధర్నా నిర్వ హించారు. అనం తరం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్య దర్శి రఘురాం మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని శ్రీ చైతన్య విద్యాసం స్థకు విద్యాశాఖ నుండి ఎటు వంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే సిబిఎస్సి పేరుతోటి అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తూ రూ.లక్ష నుండి 1,50,000 వరకు ఫీజు వసూలు చేస్తున్నారని తెలిపారు. దాంతోపాటు 2025-26 సంవత్సరా నికి సంబంధించి విద్యాశాఖ నుండి అనుమతి లేకపోయినా బ్రోచర్లు ప్రింట్ చేసి అడ్మిషన్లు నిర్వహించారని పేర్కొన్నారు.

విద్యాశాఖ అధికా రులు శ్రీచైతన్య విద్యా సంస్థ చర్యలు తీసుకో కుండా యజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం పట్ల ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ బిల్డింగ్ సీజ్ చేయాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా విద్యా శాఖ అధికారులు స్పందించక పోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామా బాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా నాయ కులు కుషాల్, కార్తీక్, నవీన్ కృష్ణ ,ప్రదీప్, టోకు, మైపాల్, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## అన్ని తామై అంత్యక్రియలు జరిపిన గౌతమ బుద్ధ సేవాసమితి..



**దమ్మపేట, మే 26(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని అర్బన్ కాలనీకి చెందిన కంచర్ల ప్రసాద్ అనే వ్యక్తి అనారోగ్యతో మృతి చెందగా కనీసం దహన సంస్కారాలు కూడా జరిపించలేని నిస్సహాయస్థితిలో ఉన్న ఆ కుటుంబానికి గౌతమ్ బుద్ధ సేవాసమితి యువకులు అండగా నిలిచారు. మానవతా దృక్పథంతో అన్నీ తామై అంత్యక్రియలు జరిపించారు. ఈ క్రమంలో అంతిమ యాత్ర వాహనం ఏర్పాటు చేసి దాని ద్వారా దహనానికి కావలసిన కట్టెపుల్లలు, ఇతర సామాగ్రి అందజేసి దగ్గరుండి దహన సం స్కారాలు నిర్వహించారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలి చిన గౌతమ బుద్ధ సేవా సమితి యువకులను పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమములో గౌతమ బుద్ధ సేవా సమితి సభ్యులు రొయ్యల కుమార్, పాలడుగుల అబ్బులు, షేక్ అజీమ్, జాను, గణేష్, ఇస్మాయిల్, పండూరి ప్రసాద్, పోతూరి సురేష్, పానుగంటి వెంకన్న, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పొదిలి వెంకన్న వీరంకి రాంపండు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్

**నల్లగొండ ప్రతినిధి, మే26 (నినాదం):** మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి నారాయణ అమిత్ కు స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.కాగా సెలవు నుండి తిరిగి వచ్చిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సోమవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ గా విధులలో చేరారు. ఇప్పటివరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు



నిర్వహిస్తున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ఇంచార్జి బాధ్యతల నుండి వైదొలగారు. అదేవి ధంగా జిల్లాలోని 7 మునిసిపాలిటీ లకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టను న్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ జిల్లా కలెక్టర్ త్రిపాఠికి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడ నల్లగొండ మున్సిపల్ కమిషనర్లు ఎండి. యూసుఫ్, అహ్మద్‌లు అదనపు కలెక్టర్ అమిత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నపిల్లల ప్రాణాలతో చిరు వ్యాపారుల చెలగాటం

**నాసిరకం వస్తువులు తయారు చేస్తున్నారని ఫిర్యాదు**

**తినుబండారాల తయారు కేంద్రంపై అధికారుల తనిఖీలు**

**పరారీలో నిర్వాహకుడు**

**శాంపిల్స్ సేకరించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**జమ్మికుంట, మే 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రముఖ వ్యాపార కేంద్రం నుండి సుమారు 6 మండలాల కు చిరు వ్యాపారం నిత్యం జరుగుతూనే ఉంటుంది .జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి లో గత 25 సంవత్సరాల నుండి చిరు కిరాణా షాపులలో దొరికే చిన్నపిల్లలు తినే లడ్డూలు, చేగోడీ ,కారా, రసగుల్లా లాంటి మొదలైన తినుబండారాలు తయారు చేసే తమిళనాడుకు చెందిన వ్యాపారి పాండు పరిశ్రమ పై ఫిర్యాదు రాగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి సోమవారం తన బృందంతో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తయారీ కేంద్రంలో ఉన్న పలు రకాల పదార్థాలను పరిశీలించడంతోపాటు లైసెన్స్ ను పరిశీలించారు. అనంతరం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మాట్లాడుతూ ఈ పరిశ్రమకు రిజిస్ట్రేషన్ ఉంది కానీ లైసెన్స్ లేదని నాసిరకం పదార్థాలు వాడుతున్నారు అని తినుబండారా లలో కలిపే రకరకాల నాణ్యత లేని రంగులను



వాడుతున్నారని ,వాడిన నూనె తిరిగి తిరిగి మళ్లీ వాడుతున్నారని దీనివలన ఆ పదార్థాలు తిన్నట్ల యితే వ్యాధులు సంక్రమిస్తాయ ని అని తెలిపారు . తయారు చేసిన కొన్ని పదార్థాలను తీసుకెళ్లి వాటిని పరీక్షించి అనంతరం పరిశ్రమ యజమా నిపై చట్టపరమైన చర్య తీసుకుని తయారీ కేం ద్రాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.


**ఫిర్యాదు చేస్తే తప్ప అధికారులు స్పందించరా..**

దొరికితే దొంగ లేకపోతే దొర అనే చందంగా



ఇలాంటి పరిశ్రమలు జమ్మికుంటలో చాలానే ఉన్నాయి. అవి తినుబండారాల పరిశ్రమలు కావచ్చు అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేసే పరిశ్రమలు కావచ్చు లేదా ఇతరత్రా తిరుగుబండారాల పరిశ్రమలు విచ్చలవిడిగా నడుస్తున్నాయి. కరీంనగర్ జిల్లాలోని అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట వ్యాపార పరంగా బాగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా పట్టణంలో ఇలాంటి వ్యాపారాలతో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బిర్యాని సెంటర్లు గప్ చుప్ బండ్లు అత్యధికంగా ఉన్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేసే తప్ప అధికారులు వీటిపై దృష్టి సారించి తనిఖీలు నిర్వహిస్తే ప్రజలకు హాని కలిగించే పదార్థాలను వాడుతున్న విషయం బయటకు వస్తుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు. తూతూ మంత్రంగా జమ్మికుంట మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించినప్పటికీ అవి నోటీసులతోనే సరిపోతుంది. మళ్లీ తిరిగి యధావిధిగా వారి వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఇలాంటి వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ప్రజలకు మంచి జరగదని ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.

## విద్యుత్‌షాక్ గురై పామాయిల్ కూలీ మృతి



**దమ్మపేట, మే 26(నినాదం న్యూస్):** విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం మండల కేంద్రంలోని రంగువారిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మొద్దులగూడెం గ్రామానికి చెందిన తంగేళ్లముడి పోలయ్య (38) రోజువారి కూలీ పామాయిల్ గెలలు నరుగుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో రోజులాగే సోమవారం రంగవారిగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు పామాయిల్ తోటలో గెలలు నరికేందుకు వెళ్లాడు. గెలలు నరికిన అనంతరం లోడింగ్ చేసే క్రమంలో వ్యాన్ లో ఉన్న పామాయిల్ గెడను తీసే క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలయ్య మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# దయ్యాల కుటుంబమనే కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు తరిమికొట్టారు

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆరోపణ

వనపర్తి ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) : కేసీఆర్ కుటుంబం దయ్యాల కుటుంబమే నని, అలాంటి కుటుంబం తెలంగాణ రాష్ట్ర ప్రజలను పాలించేందుకు అర్హత లేదని తరిమికొట్టారని, ఈ విషయాన్ని కవిత ఆలస్యంగా తెలుసుకున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం అచ్చంపేట, కల్వకుర్తి, తలకొండపల్లి మండలం ఖానాపురం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో భాగంగా నిర్వహించిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన ప్రారంభం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలన కొనసాగించిన కేసీఆర్ కుటుంబం మరో హైడ్రామాలకు తెరలేపిందనీ కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయంటూ కేసీఆర్ పార్టీ శ్రేణులను పట్టించుకోవడంలేదంటూ డైవర్ట్ పాలిటిక్స్ కు తెర లేపారని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలు మీది దయ్యాల పాలన అని తెలుసుకొనే...ఓడించి ఇంటికి పంపించారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి మండలానికి నూతన విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరు అవుతున్నాయని, కుటుంబాలలో తగాదాలు పెట్టిన ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి నేడు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని దాంతో భూ సమస్యలున్న ప్రతి ఒక్కరికి సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. నిరుపేదలైన విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ల నిర్మాణాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీ చందర్ రెడ్డి, వెన్నెల, డీసీసీబీ అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఓబేదుల్ల కోత్వాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు





## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళాభివృద్ధికి పెద్దపీట




నర్సంపేట, మే26 (నినాదం): మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని నర్సంపేట శాసనసభ్యులు సభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు.నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధ్యమతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.వివిధ మహిళా సంఘాలకు 12 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్ ను బాద్యులకు అందించడం జరిగిందన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు.త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఎమ్మెల్యే మాదవరెడ్డి ఆకాంక్షించారు. నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, దుగ్గొండి ఎంపిఈఓ మోడెం శ్రీధర్ గౌడ్, మహిళా సంఘాల బాద్యులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజుగౌడ్



మహాముత్తారం, మే 26(నినాదం న్యూస్): భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిల్లాలోని మహాముత్తారం మండలం సింగారం గ్రామా నికి చెందిన బొబ్బిలి రాజు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా బొబ్బిలి రాజు గౌడ్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తానని, సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాని, త్వరలో రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని ఆయన ఈసందర్భంగా తెలిపారు.

## ఆర్డీవో వినతితో రిజర్వాయర్ కట్ట పనులు ప్రారంభం

- భూములకు పరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ
- బుద్ధారం పెద్ద చెరువు కట్టను పరిశీలించిన అధికారులు



వనపర్తి ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) : వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ కట్ట పనులు ఆగిపోయాయి. నష్టపరిహారం ఇచ్చి పనులు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఈఈ మధుసూదన్ రావు, డిప్యూటీ ఈఈ అబ్దుల్ గఫార్ లు రిజర్వాయర్ ను సందర్శించారు. గత ప్రభుత్వం బుద్ధారం పెద్ద చెరువును రిజర్వాయర్ గా మార్చింది. కట్టను 6 మీటర్లు వెడల్పు చేయడంతో పాటు కిలోమీటర్ పొడవు వరకు కట్ట మరమ్మతులు చేయాల్సి ఉంది. చెరువు వెనక 11 ఎకరాల 57 సెంట్లు భూమి సేకరణ జరిగిందని అధికారులు తెలిపారు. నష్టపరిహారం కోసం భూసేకరణ జిల్లా కార్యాలయానికి పంపించినట్లు వారు వివరించారు. కట్ట మరమ్మతు పనులు చేస్తుండడంతో రైతులు మాకు పరిహారం ఇచ్చేవరకు పనులు చేయవద్దని అడ్డగించినట్లు వారు పేర్కొన్నారు. దీంతో రైతులను రిజర్వాయర్ దగ్గరికి పిలుపించుకొని మాట్లాడడం జరిగిందని ఆర్డిఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని, పనులు జరగనివ్వాలని కోరినట్లు చెప్పారు. ఇందుకు స్పందించిన రైతులు పనులకు అనుమతి ఇచ్చినట్లు ఆయన వివరించారు. దీంతో బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ కట్ట పనులకు మార్గం సుగమం అయింది. ఈ సందర్భంగా ఈఈ మధుసూదన్ రావు, డిఈఈ అబ్దుల్ గఫార్ లు మాట్లాడుతూ బుద్ధారం పెద్ద చెరువు కింద 334 ఎకరాలు వరి సాగు అవుతుందని, కుడి కాలువ కింద 10వేల 650 ఎకరాలు సాగవుతుందని చెప్పారు. ఎడమ కాలువ కింద 6,354 ఎకరాల వరి సాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెరువు కట్టను వారు పరిశీలించారు. పనులు వేగవంతంగా అయ్యేవిధంగా చూస్తామని పేర్కొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



వనపర్తి ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) : హైదరాబాద్ లోని పరివార్ బంకెట్ హాల్లో గత రెండు రోజుల క్రితం గూరారం లింగయ్య, రాజమ్మ ల కుమారుడు డాక్టర్ జి.అశోక్, డాక్టర్ వి.శ్రీతేజ ల వివాహం జరిగింది. సోమవారం హైదరాబాదులో వారి స్వగృహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెళ్ళారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి



చింతపల్లి, మే 26(నినాదం న్యూస్) : మండలం లోని తీదేడు గ్రామం లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ రమాకాంత్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 3 లో ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రయించుకున్నారన్నారు. గతంలో ఇదే భూమిలో గ్రామ పంచాయతీ బోరును ఏర్పాటు చేశారని, ఇట్టి భూమిలో పూర్వికుల నుండి రైతుల రాకపోకలకు నక్ష బాట వుందని తెలిపారు. అట్టి భూమిని, బోరు పైప్లైన్, నక్ష బాటను ఆక్ర మించుకొని కడీలను ఏర్పాటు చేస్తున్నారని అధి కారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో వీరమళ్ళ బిక్షపతి, సొనగంటి గోవర్ధన చారి,వెంకటయ్య, సత్తయ్య, విరమళ్ళ శ్రీనివాస్, బుచ్చి రెడ్డి, మెండే రాములు, రాము, పరమేష్,. తదితరులు వున్నారు.

## ముదిరాజ్‌లను బీసీ ఏలోకి చేర్చే ఆలోచనలో సర్కార్

- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్
- ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి
- ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్
- రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి
- మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్







ములుగు ప్రతినిధి (నినాదం న్యూస్): ముదిరాజ్ లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఏండ్ల నుంచి ఫలించని ప్రత్యేక కార్పొరేషన్ ను రేవంత్ సర్కార్ ఏర్పాటు చేసిందని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. మెపా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ములుగు జిల్లాలో ముదిరాజ్ సింహగర్జన, చైతన్య రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముదిరాజ్ సింహ గర్జన, చైతన్య రాలీకి ముఖ్యఅతిథులుగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్, ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, మెపా రాష్ట్ర అధ్యక్షుడు రేగుల మొగిలి ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ హాజరయ్యారు. ముందుగా హన్మకొండలోని కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ నివాసం నుంచి 100 కార్లతో ములుగుకు ర్యాలీగా బయలుదేరారు. గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేసి.. బైక్ ర్యాలీతో వెంకటాపూర్ లోని సభ స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్ లను రాజకీయంగా వాడుకున్నాయని, కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ముదిరాజ్ ల ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ మార్చే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి.. బీసీ ఏ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధించుకుంటామని పేర్కొన్నారు. ముదిరాజ్ లంతా ఒక్కతాటికి పైకి రావాలని, అప్పుడు మన డిమాండ్లు నెరవేరుతాయని చెప్పారు. అనంతరం ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ మాట్లాడుతూ.. ముదిరాజ్ లు రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్నారని, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఏండ్ల నాటి కల అయిన బీసీ ఏలోకి మార్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. మెపా వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఏండ్లు ముదిరాజ్ లు రాజకీయ పార్టీల మోస పూరిత హామీలకు బలవుతున్నారని, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న ప్రజలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర రాజకీయ పదవుల్లోనూ తీరని అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి చేర్చాలని కోరారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనతో మెరుగైన సమాజం సాధ్యం



నూతనకల్, మే26 (నినాదం న్యూస్) : బాల కార్మికులను బడిలో చేర్పించి విద్యా బుద్ధులు నేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడు, ఎంవి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ ఆర్ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నూతనకల్ మండల కేంద్రంలో ఉమాదేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఎంవి ఫౌండేషన్ సామాజిక కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ప్రాంతంలో బాల కార్మిక నిర్మూలన కోసం అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారని పిల్లలు బడిలో ఉండాలని రాజీలేని సిద్ధాంతంతో అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. చిన్నారులు బాల్య దశలో వెట్టి చాకిరిలో మగ్గకూడదన్న లక్ష్యంతో రాజ్యాంగం పొందుపరిచిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో వెంకటేష్, రామచంద్రయ్య, రవి, విజయ్ కుమార్, సురేందర్ రెడ్డి, వెంకన్న, దామోదర్ నాయక్, అంజయ్య, చైతన్య, రుజీనా, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బీపీఎంగా కొర్వి రజిత



చింతపల్లి, మే 26 (నినాదం న్యూస్) మండలంలోని తీదేడు గ్రామ బిపిఎం గా ఉత్తమ సేవలను అందించిన కె. రజిత సోమవారం అవార్డు అందుకున్నారు. గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా ఉత్తమ సేవ అందించినవి గాను ఎస్పీ రఘునాథ స్వామి ఐపిఓ హరికృష్ణ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన అవార్డుకు గ్రామ ప్రజల సహకారం ప్రధానమైనదని అన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ధరణిపతి రమణ రావు లు అవార్డు గ్రహీత రజిత ను అభినందించారు.

## భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూధన్





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్ (నినాదం): కాళేశ్వర క్షేత్రంలో 12రోజుల పాటు జరిగిన సరస్వతీ పుష్కరాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన వైద్య సేవలు అందించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికార డా.మధుసూధన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరంలో మే 15నుండి 26 వరకు12 రోజుల పాటు నిర్వహించిన సరస్వతి పుష్కరాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో వైద్య ఆరోగ్య కార్యక్రమాలు నిర్వాహించినట్లు ఆయన తెలిపారు.పి హెచ్ సి లో మెయిన్ మెడికల్ క్యాంపు లోఇరవై మంది వుండే విదంగా ఇరవై బెడ్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రదేశాలలో పది పెరఫరల్ మెడికల్ క్యాంప్స్, ప్రతి క్యాంపులో డాక్టర్తో కలిపి ఆరుగురు సిబ్బంది వుండే విదంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి క్యాంపుకు మూడు షిఫ్ట్ లలో సిబ్బంది విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామని, మొత్తం సిబ్బందిని రెండు బ్యాచ్ లుచేసి ఆరు రోజులకు ఒక బ్యాచ్ విధులు నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిదంగా ఎమర్జెన్సీ మెడిసిన్, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి నాలుగు పీహెచ్ సి ల సిబ్బంది కాకుండా అవసరమైన సిబ్బందిని , డాక్టర్స్, ను భూపాల్ పల్లి, ములుగు, వరంగల్ జిల్లా నుండి డిప్యూట్ చేసుకొని అత్యవసర సేవల కొరకు ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్, యం జి యం వరంగల్ డాక్టర్స్ సేవలను వినియోగించుకొని యాత్రికుల అత్యవసర సంఘటనలో వెంటనే తీసుకొని రావడానికి ఎనిమిది 108 వెహికిల్స్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పన్నెండు రోజుల మెడికల్ క్యాంపులలో 134048 మందిని పరీక్షించి అందరికి ట్రీట్ మెంట్ ఇవ్వటం జరిగిందని, ఇందులో ఇన్ పెషెంట్స్ 507, రిఫరెల్ కేసెస్ 24, ఫీవర్ కేసెస్ 839, అనిమల్ బైట్స్ 12 మంది ఉన్నారని తెలిపారు. అదేవిదంగా దోమల నిర్ములనలో భాగంగా మాలతియాన్ ఫాగింగ్ చేయించటం, ఎల్ ఇ డి ద్వారా మాస్ మీడియా ప్రోగ్రాం నిర్వహించి తద్వారా అంటువ్యాధులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలోకి తేవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి ప్రతినిధి, మే 26 (నినాదం న్యూస్) : వనపర్తి పట్టణంలో అధునాతన పద్ధతుల్లో నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్ ను ఉపయోగంలో తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ తో సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణంలో అన్ని సదుపాయాలతో అధునాతనంగా సమీకృత మార్కెట్ నిర్మించడం జరిగిందని, ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో 32 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంక్, ఒక సూపర్ మార్కెట్ పెట్టుకోడానికి అవకాశం కలదని అన్నారు. మొదటి అంతస్తులో 49 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంకెట్ హాల్ పెట్టుకోడానికి నిర్మాణం జరిగిందని, వీటితో పాటు విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్లు వంటి అన్ని సదుపాయాలతో దాదాపు 80 మంది కూరగాయల వ్యాపారులు కురుగాయలు అమ్ముకోవడానికి 6 ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. చికెన్, మటన్ అమ్ముకునే వారికి13 షాపులు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నింటికి టెండర్ ద్వారా షాపులు, బ్యాంక్, సూపర్ మార్కెట్ తదితర వ్యాపారస్తులకు కేటాయించి సమీకృత మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని మార్కెటింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులకు ప్లాట్ ఫారం లు ఉచితంగా ఇవ్వడంతో పాటు విద్యుత్, తాగు నీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని, అందువల్ల ఇప్పుడు బయట రోడ్డు పై అమ్ముకుంటున్న కూరగాయల రైతులు సమీకృత మార్కెట్ లో కూర్చుని అమ్ముకునే విధంగా వారిని ఇక్కడికి తరలించాలని ఆదేశించారు. వ్యాపారస్తులు కమర్షియల్ షాపులు, బ్యాంకెట్ హాల్, సూపర్ మార్కెట్ పెట్టుకునే విధంగా ప్రకటన ద్వారా ప్రచారం కల్పించాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు.జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్డియం సాయి, ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అక్రమ కట్టడాలను నిలిపివేసిన అధికారులు



చింతపల్లి, మే 26 (నినాదం న్యూస్) : డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ పథకం కింద ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లు ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనపరుచుకుంది. ప్రభుత్వ%శీ% స్వాధీనపరచుకున్న భూమిలో ఒక వ్యక్తి అక్రమ నిర్మాణం చేపట్టాడు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ రమాకాంత్ శర్మ నిర్మాణ ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. వెంటనే నిర్మాణం నిలిపివేయాలని ఆదేశించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి. సునీత, హెడ్ కానిస్టేబుల్ బి టి నాయక్, చెట్టు మల్ల ప్రశాంత్, నరసింహ, తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన భూమిని లాగేసుకుంటున్నారు..!

- న్యాయం చేయాలని ఎమ్మార్వో వాజిద్ అలీకి విజ్ఞప్తి



కోదాడ,మే 26(నినాదం న్యూస్): నాటి ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన భూమిని తిరిగి హక్కుదారులు లాగేసుకుంటున్నారని కోదాడ పట్టణం తమరబండపాలెం ఎస్సీ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.ఈ మేరకు సోమవారం వాజిద్ అలీ కి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తమర బండ పాలెం ఎస్సీ కాలనీ అనుకొని సర్వేనెంబర్ 446 గల భూమిని గత 35 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన కనగాల కొండయ్య నుండి అప్పటి గవర్నమెంట్ కొని ఇండ్లు ,ఇండ్ల స్థలాలకు కేటాయించినట్లుగా తెలిపారు.దాని కొంత భూమిని పెంటదిబ్బలు బహిర్భూమికి కేటాయించినట్లుగా తెలిపారు. మిగిలిన సుమారు1.24 భూమిని ,భూమి యొక్క హక్కుదారులు మిగిలిన భూమి మాది అని వచ్చి మమ్మల్ని బెదిరించి చెట్లు పెంటదిబ్బలను తీసివేస్తున్నారని ఏమిటని ప్రశ్నిస్తే మమ్మల్ని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. స్పందించి న్యాయం చేయవలసిందిగా ఎమ్మార్వో ను వినతి పత్రంలో కోరినట్లుగా తెలిపారు.. వినతి పత్రం ఇచ్చిన వారిలో. రాజేషు, జానీ, బాబు, రవి, గోపి ,చిట్టెమ్మ, సునీత, మారతమ్మ మరియమ్మ పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నాచారం, మే 26 ( నినాదం న్యూస్ ) :** మల్లాపూర్ డివిజన్ పరిధి ఓల్డ్ మల్లాపూర్, బీసీ ఏరియా లో 51 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు 12 లక్షల రూపాయలతో నాచారం, బాబా నగర్ కాలనీలోని రజక శ్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు. డిఈ రూప, ఏఈ శ్రవంతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, ఓల్డ్ మల్లాపూర్ వాసులు, నాచారం రజక సంఘం సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**నాచారం, మే26 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమక్షంలో స్థానికులు దుర్గా నగర్, నాచారం (బాబా నగర్ ), హనుమాన్ నగర్ కాలనీలో హిందూ ముస్లిం స్మశాన వాటిక సమస్యలపై అంబేద్కర్ భవన్ నిర్మాణం కాలనీ లో రోడ్ల కొరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నాల మహేందర్, జరిపోతుల భాస్కర్, భూపతి అశోక్, కందుల రాజు, దేవకుమార్, పొన్నాల మూర్తి, ఎండి నయీమ్, జబ్బార్, రాజు గౌడ్, గోపాల్ పాల్గొన్నారు.

### బహదూర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో
## సమస్యలపై కూన శ్రీశైలం గౌడ్ ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, మే 26 (నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ పోట్రు, జిల్లా సహకార సంఘం అధికారి టి. వెంకట్ రెడ్డి లను మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయంలో నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు, జిల్లా సహకార సంఘం అధికారికి అందజేసిన వినతిపత్రంలో కోరారు. అనంతరం శ్రీశైలం గౌడ్ తో పాటు వచ్చిన బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో జిల్లా అధికారులు మాట్లాడుతూ పేద ప్రజలపై ఆదిపత్యాన్ని చాలాయిస్తే సహించబోనని మీరు అధైర్యపడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో గత సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి లబ్ధిదారుల నుండి ప్రతి నెల మేంటెనెన్సు పేరిట ఒక్కొక్క ప్లాటు నుండి 1000/- రూపాయలు, సభ్యత్వం కొరకు 1100/-రూపాయలు వసూలు చేయడాన్ని ఖండించారు. ఈ నెల 16 న బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లను సందర్శించి అక్కడ జరుగుతున్న అవకతవకలను తెలుసుకోని సమస్యలపై ఆరాతీశానన్నారు. 780 లబ్ధిదారుల కుటుంబాల నుండి మెంటెనెన్స్ కు 1000/-, సభ్యత్వానికి 1100/-, షేటర్స్ కిరాయి, అడ్వాన్స్, కరెంట్ బిల్ పేరిట జరిగిన అవకతవకలపై విచారణ జరుపాలని కలెక్టర్ కు వివరించినట్లు కూన శ్రీశైలం గౌడ్ లబ్ధిదారులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు,మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాల ముందస్తు జాగ్రత్తలే
## నగరపాలక సంస్థ ప్రథమ కర్తవ్యం

**- జేయంసీ కమిషనర్ వసంత**



**జవహర్ నగర్ మే 26 ( నినాదం న్యూస్):** వర్షాకాలం దృష్ట్యా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఒక్క కాలనీల పరిధిలోని మురుగునీరు, వర్షపు నీరు తదితర డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడమే నగరపా లక సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. సోమ వారం మున్సిపల్ కార్యాలయంలో కమిష నర్ వసంత ఆదేశానుసారం నగరపాలక సంస్థ పరిధిలోని పదవ డివిజన్, 23వ డివిజన్లలో డ్రైనేజీ వ్యవస్థను డి లిస్టింగ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాల ముం దస్తు ఏర్పాట్ల దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లోని డ్రైనేజీ, నీటి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత సిబ్బందికి ఆదేశా లు జారీ చేశామని ప్రజలు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉంటూ శుభ్రత పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యతమిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### కుషాయిగూడ మార్కెట్ ఎన్నికల్లో
## ఆకిటి శ్రీనినాసరెడ్డి ఘన విజయం



**మేడ్చల్ మల్కాజిగిరి, మే26 (నినాదం న్యూస్):** కాప్రా సర్కిల్, కుషాయిగూడ లోని రిటైల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం నూతన అధ్యక్షుడిగా ఆకిటి శ్రీనివాస్ రెడ్డి 20 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. సోమవారం మార్కెట్ ప్రాంగణంలో పోలీసుల పర్యవేక్షణలో, ఎన్నికల ఇంచార్జ్ ఎంఎస్ చారి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. మొత్తం 178 ఓట్లకు గాను 174 ఓట్లు పోలయ్యాయి. ఆకిటి శ్రీనివాస్ రెడ్డికి 93 ఓట్లు పోలవ్వగా తన సమీప ప్రత్యర్థి పారేపల్లి చంద్రయ్య 73 ఓట్లు సాధించారు.

# ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి

- **బొల్లారం పోచమ్మ దేవాలయం నిర్మాణానికి 10 లక్షల రూపాయలు విరాళం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్**
- **నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం**



**పటాన్ చెరు మే 26 (నినాదం న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా ఎమ్మెల్యే జిఎంఆర్ 10 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు పది లక్షల రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాల కాలంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు పట్టణాలు డివిజన్ల పరిధిలో సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు నిర్మించినట్లు తెలిపారు. పురాతన ఆలయాలను సైతం జీర్ణో ధారణ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరిలో దైవం భక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డేని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, నిధుల మంజూరుకై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డేని కోరారు. నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని, సమస్యలను దశల వారిగా పరిష్కారం చేస్తూ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

- **సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**మేడ్చల్ మల్కాజిగిరి,మే26,(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (76) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికను పరిరక్షించుకుందాం



**అల్వాల్, మే 26 (నినాదం న్యూస్) :** ప్రజా ఆరోగ్యంతో పాటుగా హిందూ సంప్రదాయాలను వారి మనోభావాలను లెక్కచేయకుండా ఇష్టాసారంగా జిహెచ్ఎంసి అధికారులు వివరించే తీరు పట్ల మచ్చ బొల్లారం డివిజన్ ఎంజీ నగర్ సమీపంలో ఉన్న హిందూ స్మశాన వాటిక వద్ద జిహెచ్ఎంసి సంబంధించి రాంకీ సమస్య ఆధ్వర్యంలో చెత్త డంపింగ్ యార్డ్ పట్ల గత కొన్ని నెలలుగా 50 కాలనీలా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల 50 కాలనీల ప్రజలు నిరసన తెలుపుతూనే ఉన్నారని అట్టివారికి తన సహకారం ఉంటుందని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. సాయి రెడ్డి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షకు మైనంపల్లి హనుమంతరావు హాజరవుతున్నట్లు మొదట తెలుపగా అనివార్య కారణాలవల్ల హాజరు కాలేదని ఆయన ఆదేశానుసారమే అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు డంపింగ్ యార్డ్ తీసివేతకు మా మద్దతు ఉంటుందని తెలిపారు. డిసి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ఈ సమస్యను తీరుస్తానని ఒక వారం రోజుల లో సమస్యకు పరిష్కారం ఉంటుందని కాలనీ వాసలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి బొబ్బిలి సురేందర్ రెడ్డి, సహదేవుడు, దిలీప్, రాజేష్, విజయ్, గోపి, మహేందర్ రెడ్డి, జోగిరాజు శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్, కవిత, పుష్పలత, ఉమాదేవి, స్వప్న, లక్ష్మి ,పద్మ, అర్చన కాలనీవాసులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఎత్తివేయండి

**- ఆదివాసి సంఘీభావ హక్కుల వేదిక**



**జవహర్ నగర్ మే 26 (నినాదం న్యూస్):** చత్తీస్గడ్ నారాయణపూర్ ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించక పోవడంలో ఆంతర్యం ఏమిటని మానవీయతను పాటించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ప్రజాసంఘాల నాయకులు దుయ్యబట్టారు. మావోయిస్టులు ఎన్కౌంటర్లో మరణించి ఐదు రోజులు గడుస్తున్న వారి కుటుంబాలకు మృతదేహాలను అప్పగించక పోవడానికి నిరసిస్తూ పిఓడబ్ల్యూ (విముక్తి) పెరక సునీత ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు రాజకీయ పార్టీల సమక్షంలో సోమవారం జవహర్ నగర్ కార్పొరేషన్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మావోయిస్టు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించకపోవడం రాజ్యాంగ ఉల్లంఘనేనని ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని చత్తీస్గడ్ పోలీసులు మావోయిస్టు బంధుమిత్రులను భయభ్రాంతులకు గురి చేయడం విడ్డూరంగా ఉందని వెంటనే మృతదేహాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోర్టులు మృతదేహాలను అప్పగించాలని ఆదేశాలు ఇచ్చినా బిజెపి ప్రభుత్వం సొంత రాజ్యాంగాన్ని నడిపిస్తుండడం దుర్మార్గమని అన్నారు. మార్చురీలో మృతదేహాలు కుళ్ళిపోతున్నాయని కనీస సౌకర్యాలు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉండడం సిగ్గుచేయడానికి పేర్కొన్నారు. ఆపరేషన్ కాగార్ ను ఎత్తివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి, ఎస్కే మీరా, యాదగిరి, శివన్నారాయణ, యా క స్వామి, సావిత్రి ,భాషా మియా, సింగయ్య గౌడ్, మల్లికా, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అల్వాల్, మే 26 (నినాదం న్యూస్) :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడెం 1995 -1996 వ సంవత్సరం పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం వారు చదువుకున్న విద్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి అయిపోయాక ఎవరం కలుసుకోలేదు. ఇప్పుడు 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎవరిని ఎవరు గుర్తుపట్టుకోలేనంత విధంగా మారిపోయాం. ఇన్ని సంవత్సరాలకు కలుసుకోవడం ఒక అద్భుతమైన అనుభూతిగా అనిపించింది. ఈ సందర్భంగా మేమందరం కలుసుకొని సంతోషంగా కష్టసుఖాలు పంచుకున్నాము. ఈ అద్భుతమైన రోజును మా జీవితంలో మరిచిపోలేని ఒక మధురానుభూతి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యాపకులు మరింగంటి అనంతాచార్యులు, కటకం వెంకటేశం, వింజమూరి శ్రీనివాస్, రామిరెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా చదువు నేర్పిన అధ్యాపకులను ఆహ్వానించి సన్మానించుకొని గౌరవించుకున్నారు. ఈ మేరకు అధ్యాపకులు మాట్లాడుతూ మేము విద్య నేర్పిన విద్యార్థినీ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత మమ్ములను గుర్తుంచుకొని ఈ ఆత్మీయ సమ్మేళనంకు ఆహ్వానించారు. మా ఈ పిల్లలు ఎంత ఎత్తుకు ఎదిగిన మాకు పిల్లలుగానే ఉంటారు అని అన్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకున్న వీరి ఆధార అభిమానాలను చూస్తూ మురిసిపోయామని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా వారు కోల్పోయిన అధ్యాపకులు, విద్యార్థులను స్మరించుకొని వారికి ఆత్మశాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

### సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నాయి బ్రాహ్మణ
## ఉద్యమ నాయకుడు పంబి శ్రీనివాస్ నాయి



**కుత్బుల్లాపూర్, మే 26 (నినాదం న్యూస్) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం నాయి బ్రాహ్మణ సమస్యలను వివరించిన నాయి బ్రాహ్మణ ఉద్యమ నాయకుడు పంబి శ్రీనివాస్ నాయి కలిసి నాయి బ్రాహ్మణుల సమస్యలను వివరించాడు. ఈ సంద ర్భంగా పంబి శ్రీని వాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కి సన్నితులైన మదన్ నాయి సహకా రంతో రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇతర కులస్తులు విచ్చలవిడిగా సెలూన్, బార్బర్ షాపులు పెట్టి నాయి బ్రాహ్మణుల కడుపు కొడుతున్నారు. సెలూన్ పెడుతున్న వారిని ఏమనలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నుంచి ఏదైనా జీవో ఉందా అని తిరిగి మమ్మల్ని ప్రశ్నిస్తు న్నారు. అనంతరం మదన్ నాయి నాయకత్వంలో త్వరలో ప్రత్యేక జీవో కోసం నాయి బ్రాహ్మణులు చేస్తున్న తరుణంలో భాగస్వామ్ని అవుతా నని ప్రత్యేక జీవో తేవాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు మదన్ నాయి అన్నారు. రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పక్షపాత ఆయన పరిపా లనలో కచ్చితంగా నాయి బ్రాహ్మణులకు అన్ని విధాలుగా ఆదుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేస్తాం

**- కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్**



**కాప్రా మే, 26( నినాదం న్యూస్):** ఈశ్వరిపురి కాలనీ లో అంతర్గత సి సి రోడ్ల నిర్మాణం త్వరలో చేపడతామని కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తెలిపారు. కాప్రా డివిజన్ లోని ఈశ్వరిపురి కాలనీలో కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలసి సోమవారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ మాట్లాడుతూ - ఈశ్వరిపురి కాలనీ వాసులు పాదయాత్రలో తన దృష్టి కి తీసుకొచ్చిన అంతర్గత రోడ్ల సమస్యను తెలుసుకొని తానే స్వయంగా కాలనీవాసులతో జిహెచ్ఎంసి అధికారులతో కలసి పాదయాత్ర నిర్వహించానని తెలిపారు. ఈశ్వరిపురి కాలనీలోని ప్రస్తుతం ఉన్న అంతర్గత రోడ్లు అధ్వాణంగా ఉన్నాయని వాటి స్థానంలో కాలనీ వాసుల కోరిక మేరకు నూతన సి సి రోడ్ల నిర్మాణం చేయిస్తామని వారికి హామీ ఇచ్చామన్నారు.సి సి రోడ్ల నిర్మాణం కొరకు సత్వర చర్యలు చేపట్టి ప్రతిపాదనలు అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించానన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ సూరజ్ సిబ్బంది, ఈశ్వరిపురి కాలనీ అధ్యక్షులు శ్రీ కృష్ణా రెడ్డి, సభ్యులు వేణు చారి మరియు కాలనీవాసులు, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదకరంగా ఉన్న
## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలి

**- బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్**




**అల్వాల్, మే 26 (నినాదం న్యూస్) :** ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫా ర్మర్ మరమ్మతులు చేసి పక్కకు జరపాలని స్థానిక బి ఆర్ ఎస్ నేత మేకల రాము యాదవ్ కోరారు. ఇటీవల ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ నగర్ పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మనుమతులు చేయాలని విద్యుత్ అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. స్పందించిన విద్యుత్ అధికారులు ఏఈ రవీందర్ శనివారం సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పరిశీలించారు. త్వరలో పక్కకు జరిపి మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చినట్లు రాము యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ తో పాటు స్థానిక బీ ఆర్ఎస్ నాయకులు గొల్లపల్లి కృష్ణ గౌడ్, కిట్టు, మల్లేష్ యాదవ్, మర్రి శీను తదితరులు ఉన్నారు

## అన్ని దానాలలో మిన్న అన్నదానం

**- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత**

**- ఆర్యవైశ్యులు సామాజిక సేవతోపాటు రాజకీయంగా ఎదగాలి**

**అల్వాల్, మే 26 (నినాదం న్యూస్):** అన్ని దామాలలోకెల్లా అన్నదానం మిన్నా అని, అన్నదానం చేయడం అభినందనీయమని, ఆర్యవైశ్యులు సామాజిక సేవతోపాటు, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత పేర్కొన్నారు. సోమవారం అల్వాల్ పట్టణంలో అల్వాల్ మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నాని అన్నదానం అనడం కాదని, అన్న ప్రసాదం అని అనాలని ఉన్న ప్రసాద వితరణగా భావించాలని వెల్లడించారు. అదేవిధంగా ఆర్యవైశ్యులు, మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా చందా నాగభూషణం, మండల అధ్యక్షుడు మంచాల రవీందర్, జనరల్ సెక్రెటరీ గుండా జగ్గయ్య, కోశాధికారి ఉప్పల నరేందర్, ఎం రమాదేవి, ఎం మాధవి, టీ రాధిక, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల దృష్టిని మరల్చడానికే కార్యాలయం పై దాడి

### -చల్ల హరి శంకర్ అధ్యక్షులు నగర బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్



.కరీంనగర్, మే 26(నినాదం న్యూస్):బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్యాంపు కార్యాలయం పై సిరిసిల్ల లో కాంగ్రెస్ గుండాలు దాడి చేయడంతో అడ్డుకోబోతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై పోలీసులు లాఠి ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు గుండాల్ల వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులకు ఒక క్యాంప్ కార్యాలయంపైన దాడి చేయాల్సినంత అవసరం ఏముంది. పోలీసుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని గతంలో కూడా మాజీ మంత్రి, హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి దాడిచేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో ఇప్పటికే కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉండగా తాజాగా కోర్టుకు సమర్పించిన ఛార్జ్ షీట్ లో రేవంత్ రెడ్డి పేరు కుడా చేర్చడంతో దీని నుండి తెలంగాణ ప్రజల దృష్టిని మార్చడానికి మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ జరిగిన అవమానాన్ని బయటపెట్టడంతో దాని నుండి ప్రజల దృష్టిని మార్చడానికి ఇలాంటి కుట్రలు పన్ని ఉద్దేశపూర్వకంగా దాడులకు ప్రేరేపిస్తున్నారని మండి పడ్డారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల క్యాప్ కార్యాలయాల పైన దాడులు జరగలేదు.అహంకారంతో విర్రవీగిన శిశుపాలుడు తనకు తిరుగులేదని తప్పు మీద తప్పు చేసుకుంటూ, పోయినట్టు అధికారం రాగానే రేవంత్ రెడ్డి తన ఇష్టం వచ్చినట్టుగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ తప్పుల మీద తప్పులు చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసే ప్రతి తప్పును రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు, సరైన సమయంలో తగిన గుణపాఠం నేర్పు తారన్నారు. ఇప్పటికైనా మీ వక్రబుద్ధి మానుకొని ప్రజలకు సేవ చేయడం పైన దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు.

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి



హుజురాబాద్,మే 26(నినాదం న్యూస్): హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మ దేవాలయ సమీపంలో విద్యుత్ ఘాతానికి గురై గేదె మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గొల్లవాడ కు చెందిన సింగర వేణి శ్రీనివాస్ చెందిన గేద ను మేత కోసం విడిచిపెట్టగా మేత మేస్తూ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. సుమారు ఒక లక్ష రూపాయల విలువ వరకు ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. పాలు ఇచ్చే గేద మృతి చెందడంతో జీవనోపాధి కోల్పోతున్నామని ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పేకాట రాయుల్ల అరెస్ట్

### -రూ. 10,460- నగదు, స్వాధీనం



కరీంనగర్, మే 26(నినాదం న్యూస్): మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేగురుపల్లి గ్రామంలోని సోమవారంనాడు బహిరంగ ప్రదేశంలో అక్రమంగా జూదం ఆడుతున్న ఐదుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం పట్టుకుంది.టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆదేశాల మేరకు, మానకొండూరు పోలీసులు పక్కా సమాచారంతో వేగురుపల్లి గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో, బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి జూదం ఆడుతున్న రూ. 10,460/- (పదివేల నాలుగువందల అరవై రూపాయలు) నగదు మరియు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ చేయబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మానకొండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు. జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచాలి

### -విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### -కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం



జమ్మికుంట, మే 26 (నినాదం న్యూస్) : గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం తరలింపు, పేకాట స్థావరాలపై దృష్టి సాధించడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పెంచాలని కరీంనగర్ సిపి గౌస్ అలాం అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని రూరల్ సర్కిల్ స్థాయి నేర సమీక్ష సమావేశం తో పాటు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు. అనంతరం జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ ను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపి గౌస్ అలాం మాట్లాడుతూ పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టంను సమర్థవంతంగా నిర్వహించాలని, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచుగా సందర్శిస్తూ ఎస్ఐల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. ఆకస్మిక శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కోవడానికి లాటి హెల్మెట్ వంటి రైట్ గేర్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రికార్డుల నిర్వహణ కేసుల వివరాలు సీసీటీ ఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులను సమీక్షించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డులో నమోదు చేసి వేలం వేయడానికి అధికారులకు తెలియజేయాలన్నారు. విధుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని, డివిజన్ ను సెక్టార్గా విభజించి ప్రతి సెక్టార్కు ఏఎస్ఐ లేదా హెడ్ కానిస్టేబుల్ ను ఇన్చార్జిగా నియమించాలన్నారు. రౌడీ షీటర్లు హిస్టరీ హీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించుతూ సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన పెంచుతూ తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఉన్న ప్రాంతాలలో బ్లాక్ హెూల్స్ ను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ టౌన్ సిఐలు రామకృష్ణ గౌడ్, కిషోర్, వీణవంక ఎస్సై తోట తిరుపతి, ట్రైన్ ఎస్సైలు సాయి కృష్ణ ,దీపక్ ఆర్ఎస్ఐ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న ప్రణవ్..



జమ్మికుంట, మే 26 (నినాదం న్యూస్): గోదావరి,ప్రాణహిత,సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాల్లో భాగంగా చివరి రోజున మంత్రి శ్రీధర్ బాబు,విప్ అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,గండ్ర సత్యనారాయణ,మదన్ మోహన్ రావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ రావు,దేవదాయ ముఖ్య కార్యదర్శి శైలజ రామ్ అయ్యర్ తో కలిసి సరస్వతి పుష్కరాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.అనంతరం పుణ్యస్నానమాచరించి సాయంత్రం నిర్వహించే మహా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.12 ఏళ్ల ఒక్కసారి వచ్చే సరస్వతి పుష్కరాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని,ఈ సారి ప్రభుత్వం తరఫున పుష్కరాలకు సమృద్ధిగా నిధులు కేటాయించామని,తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలనుండి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకొని పుష్కరాలను విజయవంతం చేశామని అన్నారు.

# యువత భవితకు ప్రభుత్వ పథకాలతో ధీమా

- సుడా చైర్మన్

### కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



.కరీంనగర్, మే 26(నినాదం న్యూస్):ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్రీడా మైదానంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గస్థాయి, క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్మార్ట్ ఫోన్లు, బెట్టింగులు, డ్రగ్స్ కు అలవాటుపడి యువకులు భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని కోరారు. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా యువకులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాల న్నారు. ప్రభుత్వ పథకాలు యువత భవితకు ధీమా కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందని,అందుకే యువజన కాంగ్రెస్ తరఫున క్రీడలను ప్రోత్సహిస్తున్నామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. యువకుల్లో మార్పు కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని ఆయన పేర్కొ న్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలనే మంచి ఉద్దేశంతో యువకుల్లో మార్పును ఆశిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ముదావహమ న్నారు. మాదక ద్రవ్యా లకు దూరంగా ఉంటూ యువత దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐపీ ఎల్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెటర్లు వెలికిలోకి వచ్చి ప్రతిభను చాటుకుంటున్నారని, వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ ఇందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రం వాసు, తాళ్లపల్లి శ్రీకాంత్, తుర్తి అరవింద్, ఎల్కపల్లి సిద్ధార్థ్, ముక్కెర సతీష్ కుమార్, మహేశ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో వైభవంగా బీరన్న బోనాల వేడుకలు



.జమ్మికుంట, మే 26 (నినాదం న్యూస్): వీణవంక మండల కేంద్రంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజు బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి గొల్ల కురుమ కులస్తులు మహిళలు బోనాలతో రాగా బీరప్ప పూజారుల డప్పు చప్పుళ్ళు ర్యాలీగా వచ్చారు ఈ కార్యక్రమంలో బీరన్న పూజారులు గొర్రె పిల్లను నోటితో కొరికి బోనాల చుట్టూ తిరిగే కార్యక్రమం జనం ఎంతో ఆసక్తిగా చూశారు అనంతరం బోనాలు తో దేవాలయానికి చేరుకొని నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించు ఉన్నారు అనంతరం కామరతి బీరప్ప కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నీల మొండయ్య వైస్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ మాజీ సర్పంచ్లు ఐలయ్య యాదవ్ నీల కుమారస్వామి కుల పెద్దలు నీల కుమార్ మర్రి రవీందర్ దాడ సమ్మయ్య గెల్లు సమ్మయ్య ముష్క ఐలయ్య తొట్ల మల్లయ్య డాడ శ్రీనివాస్ సదయ్య ఎల్లయ్య రాయమల్లు ఓదెలు రాజయ్య కొమురయ్య సదయ్య రవి తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

- రైల్వే సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర మంత్రి విఫలం
- బండి సంజయ్ చిత్రపటానికి వినతి



.జమ్మికుంట, మే 26 (నినాదం న్యూస్) : జమ్మికుంట రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో కేంద్రమంత్రి బండి సంజయ్ విఫలమయ్యారని ఇప్పటికైనా స్పందించి రైల్వే స్టేషన్ సమస్యలు పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి వినతి పత్రం అందించి వినూత్న నిరసన తెలిపారు. యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సెక్రెటరీ మహమ్మద్ సజ్జు యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మోతుకుల గూడెం చౌరస్తాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటానికి వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్ లో కొత్తపల్లి నుండి జమ్మికుంటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా నిర్మాణం ప్రారంభించాలని అలాగే కరీంనగర్ నుండి తిరుపతికి వారానికి ఒకసారి నడిచే ఎక్స్ప్రెస్ రైలును రోజు నడిపించాలని పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్ల ను జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంటకు ప్రతినిత్యం ఎంతోమంది ప్రయాణికులు వస్తూపోతూ ఉంటారని అలాంటి జమ్మికుంట రైల్వే స్టేషన్ లో దక్షిణ ఎక్స్ప్రెస్ నవజీవన్ గ్రాండ్ ట్రంప్ లాంటి రైళ్లను ఇక్కడ ఆపాల్సిన అవసరం ఎంతగానో ఉందని వారు తెలిపారు. అంతేకాకుండా జమ్మికుంట రైల్వే స్టేషన్ అపరిశుభ్రతకు నిలయంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని పారిశుద్ధ లోపం బాగా ఉందని ముఖ్యంగా మహిళలు టాయిలెట్స్ వినియోగించుకోవాలంటే భయపడుతున్నారని జమ్మికుంట రైల్వే స్టేషన్ పై మంత్రి సంజయ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్య నవీన్ హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రోమాల రాజకుమార్ పాతకాల రమేష్ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్ దేవనూరి వినయ్ ఆకినపల్లి శ్యామ్ ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల ప్రవీణ్ పచ్చిభట్ల భాను ఎరెడ్డి సతీష్ శివ బండి పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్ మృతుల పార్థివదేహాలను అప్పగించాలి



.జమ్మికుంట, మే 26 (నినాదం న్యూస్): ఈ నెల 21 న ఛత్తీస్గఢ్ అబూజ్ మడ్ ప్రాంతంలో జరిగిన 'ఎన్కౌంటర్ ' లో 27 మంది మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన సజ్జ వెంకట నాగేశ్వరరావు (రాజన్న), వన్నాడ విజయలక్ష్మి (భూమిక), గోనెగండ్ల లలిత (సంగీత), బుర్ర రాకేష్ (వివేక్ )లు ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన పై వ్యక్తుల మృతదేహాల కోసం గురువారం నాడు చత్తీస్ ఘడ్ వెళ్ళిన వారి కుటుంబ సభ్యులు నారాయణపూర్ జిల్లా పోలీసు స్టేషన్, ఆసుపత్రిల ముందు ఐదు రోజులుగా పడిగాపులు కాస్తున్నారని వారి మృతదేహాలను వారికి అప్పగించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆత్రం భుజంగారావు డాక్టర్ ఎస్ తిరుపతయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతులకు సంబంధించిన అవసరమైన అన్ని పత్రాలను అధికారులకు సమర్పించినప్పటికీ ఈరోజు వరకు మృతదేహాలను పోలీసులు అప్పగించకపోవడం దారుణమని వారు అన్నారు. బంధువుల ఆవేదనను అర్థం చేసుకొని వారికి వారి మృతదేహాలను అప్పగించాలని వారిని గత ఐదు రోజులుగా అధికారులు ఇబ్బంది పెడుతూ మృతదేహాలను పొద్దున ఇస్తాం, సాయంత్రం ఇస్తా అంటూ రోజులు గడుపుతున్నారే తప్ప మృతదేహాలను మాత్రం అప్పగించటం లేదని వారు తెలిపారు. ఇప్పటికి ఆరు రోజులు అప్పటికి మృతదేహాలను కోల్డ్ స్టోరేజ్ లో కాకుండా మార్చురీలో ఓపెన్ గా పడవేసి ఉంచారని ఇది దారుణమని వారు పేర్కొన్నారు. మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించునే హక్కు వారి బంధువులకు ఉంటుందని, అలాగే మృతదేహాలకు కూడా గౌరవప్రదంగా చూడబడే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు అనేకసార్లు చెప్పి ఉన్నది. కానీ అక్కడి ప్రభుత్వం, పోలీసులు ఇవేవీ పాటించటం లేదని రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను సైతం కాలరాస్తూ, దురుద్దేశపూర్వకంగా మృతదేహాలను అప్పగించడంలో తీవ్ర ఆలస్యం చేయటం అన్యాయమే కాక మానవత్వం లేని విధానం అవుతుందని అన్నారు. ఇది ఎవరూ అంగీకరించ లేని పాశవికత్వం కాబట్టి మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు వెంటనే అప్పగించాలని, చనిపోయిన వారికి గౌరవప్రదంగా అంత్యక్రియలను జరుపుకునే వారి బంధువుల హక్కును గుర్తించాలని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్నీ, చత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## గోవులను అక్రమంగా తరలించే వారిపై దృష్టి సారించండి

### -ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి ఎస్సీ

### -మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడీ వేణు ప్రసాద్



.కరీంనగర్, మే 26(నినాదం న్యూస్): కరీంనగర్ జిల్లాలో బక్రీద్ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించే అవకాశం ఉందని, విచ్చలవిడిగ గోవులను వధించే వారిపై , క్రయవిక్రయాలు జరిపే వారిపై తగిన నిఘా ఉంచాలని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రాబోయే బక్రీద్ సందర్భంగా గోవులు, దూడలను పశు వైద్యులు , మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండా, గోవుల ఆరోగ్య పరిస్థితి సమీక్షించ కుండానే అక్రమంగా పశు వులను వధించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా గో దళారులు, గోమాంస వ్యాపారులు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా పశువులను బలిస్తున్నారని పేర్కొన్నారు. గోవధపై కఠిన చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడంలేదని, దీంతో ఈ వ్యాపారం చేసేవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి, అక్రమంగా గోవులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సోమిడి వేణు ప్రసాద్ జిల్లా అధికారులను కోరారు.

## కరీంనగర్ సిపి అకస్మిక తనిఖీ

### -రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్




.జమ్మికుంట, మే 26 (నినాదం న్యూస్): కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సోమవారం జమ్మికుంట పట్టణాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన జమ్మి కుంట పట్టణ పోలీస్ స్టేషన్ను సందర్శించి, స్టేషన్ కార్యకలాపాలను పర్యవేక్షించారు.పోలీస్ అధికారులతో మాట్లాడి, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.అనంతరం, పోలీస్ కమిషనర్ జమ్మికుంట రైల్వే స్టేషన్, గాంధీ చౌరస్తా వంటి ముఖ్యమైన రద్దీ ప్రాంతాలను సందర్శించారు. ఈ ప్రాంతాల్లో ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను పరిశీలించారు. రద్దీ ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేయాలని, నేరాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో పోలీస్ కమిషనర్ వెంట స్థానిక జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ గౌడ్ ఎస్ఐ శేఖర్ రెడ్డి పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## నూతన పాఠశాల ప్రారంభ ప్రక్రియకు గడువు ఇచ్చిన ప్రభుత్వం

### -ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపిన ట్రస్మా రాష్ట్ర బృందం

### - ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు



.కరీంనగర్, మే 26(నినాదం న్యూస్): రాష్ట్రంలో నూతన పాఠశాల ప్రారంభ ప్రక్రియను, ప్రస్తుత పాఠశాలల తరగతుల అప్గ్రేడేషన్ కొరకు సుమారు 500 పాఠశాలలు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాల్సి ఉండగా, ప్రభుత్వం ఆన్లైన్ సైట్ మూసివేయడం తో చాలా మంది ఆందోళన గురయ్యారు. ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి సిరిపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ట్రస్మా బృందం మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి వారి ద్వారా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి యోగితా రాణాని కలిసి సమస్యను వివరించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి నూతనంగా పాఠశాల ప్రారంభించు కునే వారి కోసం. తరగతులను అప్గ్రేడ్ చేసుకునే వారికోసం ఆన్లైన్లో రెండు వారాలు అవకాశం కల్పించినారు. దీనిని రాష్ట్రంలో నూతనంగా పాఠశాలలు ప్రారంభించే వారు తరగతులు అప్గ్రేడ్ చేసుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి తెలిపారు.ట్రస్మా రాష్ట్ర శాఖ విన్నపాన్ని మన్నించి రెండు వారాలపాటు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు దుద్దుల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ , ప్రభుత్వ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా కి ట్రస్మా రాష్ట్ర శాఖ తరఫున ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి , రాష్ట్ర నాయకులు సిరిపురం సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ వి రమణ రావు, రాష్ట్ర కోశాధికారి జయసింహ గౌడ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఎన్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ రాపోలు విష్ణువర్ధన్ రావు, ట్రస్మా రాష్ట్ర బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



.జమ్మికుంట, మే 26 (నినాదం న్యూస్) : జమ్మికుంట మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ సారంగం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపించేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, శ్రేయోభిలాషి ప్రజల సంక్షేమం కోరే యువ నాయకుడు సారంగం భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పదవులు పొందాలని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి మొలుగూరి సదయ్య జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య పూదరి శివకుమార్ గౌడ్ పాతకాల ప్రవీణ్ దొడ్డే నవీన్ తిరుపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ గింజలు తింటే ..

## ఈజీగా బరువు పెరుగుతారు..!



హెంప్ సీడ్స్ ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులకు మంచి వనరు. 100 గ్రాముల హెంప్ సీడ్స్ లో సుమారు 30 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇవి ఒమేగా 3, ఒమేగా 6 వంటి ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలను కూడా అందిస్తాయి.
ఇవి కండరాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఈ గింజలను సలాడ్లు, స్మూతీలలో లేదా కూరగాయలతో కలిపి తినడం మంచిది.
పొద్దుతిరుగుడు గింజలు ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ %జు%తో నిండి ఉంటాయి. 100 గ్రాముల పొద్దుతిరుగుడు విత్తనాల్లో సుమారు 20.8 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. విటమిన్ %జు% మీ చర్మానికి, రోగనిరోధక శక్తికి మేలు చేస్తుంది. వీటిని స్నాక్స్ లా నేరుగా తినవచ్చు లేదా వివిధ వంటకాల్లో చేర్చుకోవచ్చు.

అవిసె గింజల్లో ప్రోటీన్, ఫైబర్, ఒమేగా 3 ఎక్కువగా ఉండి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. 100 గ్రాముల అవిసె గింజల్లో సుమారు 18.3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇవి జీర్ణక్రియకు సహాయపడుతూ శరీరంలో శక్తిని పెంచుతాయి. ఈ గింజలను పొడి చేసి స్మూతీలు లేదా ఓట్స్ పై చల్లి తినడం మంచిది.

గుమ్మడికాయ విత్తనాలు శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటాయి. 100 గ్రాముల గుమ్మడికాయ విత్తనాల్లో సుమారు 18.6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఈ విత్తనాల్లో పుష్కలంగా ఉంటాయి. వీటిని నేరుగా లేదా వంటకాల్లో కలిపి తినవచ్చు.

చియా విత్తనాలు చిన్నవైనా చాలా శక్తివంతమైనవి. 100 గ్రాముల చియా విత్తనాల్లో సుమారు 16.5 గ్రాముల ప్రోటీన్ తో పాటు అధిక ఫైబర్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరంలో శక్తిని పెంచి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. రాత్రిపూట నీటిలో నానబెట్టి, స్మూతీలు లేదా ఓట్స్ లో కలిపి తినడం వల్ల బరువు పెరగడానికి బాగా సహాయపడతాయి.

బరువు పెరగాలనుకునే వారు ఈ విత్తనాలను రోజూవారీ ఆహారంలో చేర్చుకుంటే మంచి ఫలితాలు చూస్తారు. వీటి వల్ల కేవలం బరువు మాత్రమే కాదు.. శరీరానికి శక్తి, ఆరోగ్యం కూడా మెరుగుపడతాయి.

### డైట్ ప్లాన్ అక్కర్లేదు.. ఈ డ్రింక్ ఒక్కటుంటే చాలు..!

## బరువు ఇట్టే తగ్గుతారు..!



నిద్రలేవగానే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిని తాగితే అది జీర్ణవ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఈ నీటిలో దాల్చిన చెక్కను వేసి రాత్రంతా నానబెట్టి ఉదయం తాగితే అది శరీరంలో పేరుకుపోయిన అనవసరమైన కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కేవలం నీరు కాదు.. ప్రకృతి ఇచ్చిన ఒక మెటబాలిజం బూస్టర్ అని చెప్పవచ్చు. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొవ్వు కణాలపై పని చేసి కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. ఇది మెటబాలిజం వేగాన్ని పెంచుతుంది. ఫలితంగా శరీరం వేగంగా శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీని వల్ల జిమ్ కి వెళ్లకుండానే కొంత వరకు బరువు తగ్గడం సాధ్యపడుతుంది.

దాల్చిన చెక్క నీరు రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తక్కువగా తినడం వల్ల అదనపు క్యాలరీలు పెరగకుండా ఉంటాయి. ఇది బరువు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. తిన్న ఆహారం బాగా అరిగిపోవడంతో పాటు శరీరానికి అవసరమైన పోషకాలు బాగా అందుతాయి. అజీర్తి వంటి సమస్యలు దూరమవుతాయి. జీర్ణవ్యవస్థ బాగా ఉండటం వల్ల శరీరం తేలికగా అనిపిస్తుంది. ఈ నీటిని తాగడం వల్ల శరీరంలోని హానికరమైన రసాయనాలను బయటకు పంపే ప్రక్రియ వేగవంతమవు తుంది. దీన్ని డిటాక్స్ డ్రింక్ గా కూడా పరిగణించవచ్చు. విష పదార్థాలు బయటకు వెళ్లడం వల్ల చర్మం తాజాగా మెరుస్తుంది. శరీరం లోపల శుభ్రంగా ఉంటుంది. ఈ డ్రింక్‌ను తయారు చేయడం చాలా సులభం. రాత్రి పూట ఒక గ్లాసు తాగే నీటిలో చిన్న ముక్క దాల్చిన చెక్క వేసి మూతపెట్టి ఉంచాలి. అది నానిన తర్వాత ఉదయం గోరువెచ్చగా చేసి తాగాలి. ఖాళీ కడుపుతో తాగడం వల్ల దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది.



### అధిక యూరిక్ యాసిడ్‌తో

## అవస్థ పడుతున్నారా..?

### ఈ పండు పచ్చిగా తింటే సమస్యకు చెక్..!

**అధిక యూరిక్ యాసిడ్ ఇటీవలి కాలంలో ఒక సాధారణ సమస్యగా మారింది. ఇటీవలి ఆహారపు అలవాట్లు, జీవనశైలి అలవాట్ల కారణంగా అధిక యూరిక్ యాసిడ్ సమస్య చాలా మందిని వేధిస్తోంది.**

యూరిక్ యాసిడ్ అనేది మన శరీరంలోని ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం కావడం వల్ల ఏర్పడే వ్యర్థ పదార్థం. కీళ్ల నొప్పులు, వాపులు, నడవడానికి ఇబ్బంది వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. కొన్నిసార్లు అది తీవ్రంగా పెరిగితే ఇంటి నివారణలు కాకుండా చికిత్స అవసరంగా మారుతుంది. అయితే, శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు పాటించాల్సిన కొన్ని చిట్కాలు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో పచ్చి బొప్పాయి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్, మెగ్నీషియం, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి పచ్చి బొప్పాయి కషాయాన్ని తయారు చేసి ఉదయం ఖాళీ కడుపుతో తాగవచ్చు.పచ్చి బొప్పాయిని చిన్న ముక్కలుగా కోయండి. ఇప్పుడు ఒక గిన్నెలో ఒక గ్లాసు నీరు పోయాలి. బొప్పాయి ముక్కలు వేసి దాదాపు 5 నిమిషాలు ఉడికించాలి. తరువాత మిక్సీలో వేసి రుబ్బుకోవాలి. ఇప్పుడు ఈ కషాయాన్ని ఒక కప్పులోకి వడకట్టండి. దానికి కొంచెం రాతి ఉప్పు వేసి తాగాలి.





మాంసం తినే చాలా మంది చేపలు శరీరానికి చాలా ప్రయోజనకరం, ఆరోగ్యకరంగా భావిస్తారు. పోషకాహార నిపుణులు కూడా ఇదే చెబుతున్నారు. కాబట్టి వాటిని ఎక్కువగా తినడానికి ఇష్టపడతారు.అదనంగా, ఇది కళ్ళకు కూడా మంచిదని వైద్యులు చెబుతున్నారు. చేపలలో 35-45 శాతం ప్రోటీన్ ఉంటుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. ఇతర మాంసాలతో పోలిస్తే చేపలలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అందువల్ల, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.చేపలు తినేవారి జుట్టు నల్లగా, మందంగా, వేగంగా పెరుగుతుంది. ఎందుకంటే ఇందులోని ఒమేగా-3 జుట్టులో తేమ నష్టాన్ని నివారిస్తుంది. అయితే, ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. చేపలు శాఖాహారమా లేక మాంసాహారమా అనే సందేహం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### చేప నిజంగా మాంసాహారమా..

## శాఖాహారమా?

### నిపుణులు చెప్పేది వింటే షాక్ అవ్వాల్సిందే..!

చేపలు శాఖాహారమా లేక మాంసాహారమా అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. చేపలు సముద్ర ఆహార వర్గంలోకి వస్తాయి. అయితే, సముద్ర ఆహారం అని పిలువబడే కొన్ని మొక్కలు, గడ్డి కూడా ఉన్నాయి. చేపలకు కళ్ళు, మెదడు, గుండె ఉంటాయని అందరికీ తెలుసు. ఇది ఒక జీవి కాబట్టి, వాటిని మాంసాహారులుగా పరిగణిస్తారు. అయితే, బెంగాల్‌లో చేపలను శాఖాహార ఆహారంగా పరిగణిస్తారు.

మీరు శాఖాహారులు అయితే, చేపల నుండి తీసిన ఒమేగా-3 నూనె శాఖాహారమా లేదా మాంసాహారమా అని ఆలోచిస్తున్నారా..? అయితే, చేప నూనె కూడా మాంసాహారమే అంటున్నారు నిపుణులు. చేప నూనెను చేపల కణజాలాల నుండి తీస్తారు. కాబట్టి ఇది శాఖాహారులకు తగినది కాదు. మీరు శాఖాహారులు అయి ఒమేగా-3 కోసం చూస్తున్నట్లయితే, ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## వెల్లుల్లి గురించి మీకు తెలియని హెల్త్ సీక్రెట్స్ ఇవి..!




ప్రకృతిలో అత్యంత సహజ సిద్ధమైన యాంటి బయాటిక్ వెల్లుల్లి గురించి ఈ విషయాలు చాలా మందికి తెలియకపోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేం టంటే.. వెల్లుల్లికి ప్రాచీన కాలం నుంచి అన్ని దేశాల చికిత్సలు, వైద్య విధానాల్లో, ఆధునిక ప్రపంచపు వైద్యంలో కూడా ఘన మైన స్థానం ఉంది.వెల్లుల్లిలో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయనే విషయంలో ప్రపంచ దేశాల్లోని వైద్య విధానాల్లో ఏకాభిప్రాయం ఉంది. వెల్లుల్లీ మధ్యధరా సముద్ర ప్రాంతంలో పుట్టినట్టు భావి స్తారు. వీటి అవశేషాలు ఈజిప్షియన్ పిరమిడ్లలో సైతం గుర్తించారు పరిశోధకులు. క్రీస్తు పూర్వం మూడు వేల సంవత్సరాల క్రితమే వైద్యంలో వెల్లుల్లిని వాడినట్టు సుమేరియాలో దొరికిన మట్టి బిళ్లలపై గుర్తించారు శాస్త్రవేత్తలు.

ఈజిప్షియన్ల కాలంలో వెల్లుల్లిని అధికంగా వినియోగించే వారు. ఈ కారణంగానే గ్రీకు రచనల్లో ఈజిప్షియన్లను కంపు మనుషులుగా వర్ణించే వారని పరిశోధకులు చెబుతున్నారు. భారతీయ వేదాలలో వెల్లుల్లి ప్రస్తావన పెద్దగా కనిపించదు. మూలికల ప్రస్థానం ఉండే వేదాలలో దీని ప్రస్తావన లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి భారత్‌లోకి ప్రవేశించి ఉంటుందని అంచనా వేస్తున్నారు పరిశోధకులు. చరక సంహితలో చర్మ రోగాలకు, వాతాలకు, అంటు వ్యాధులకు, లైంగిక సామర్థ్యాన్ని పెంచే గుణం వెల్లుల్లిలో ఉన్నట్టు పేర్కొన్నారు. చంద్ర గుప్త మౌర్యుడి కాలంలో గ్రీకు దేశంతో ఏర్పడిన వ్యాపార సంబంధాలతో దేశంలోకి వెల్లుల్లి ప్రవేశించి ఉంటుందనే అంచనాలు ఉన్నాయి.
క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దంలో రచించిన సుశ్రుత సంహితలో వెల్లుల్లి అజీర్తికి, హృదయ సంబంధిత వ్యాధులకు, జీర్ణ వాహిక వ్యాధులకు, మలబద్ధకానికి ఔషధంగా సిఫార్సు చేశారు.క్రీస్తు శకం ఏడో శతాబ్దంలో నూ వెల్లుల్లి ఆకలిని పెంచుతున్నట్టు, విరిగిన ఎముకల్ని అతికిస్తుందని, రక్తాన్ని శుభ్రం చేస్తుందని, జలుబును నయం చేస్తుం దని, దేహంలో వ్యాధి నిరోధకత పెంచుతుందని పేర్కొన్నారు. సారంగధర సంహిత, ధన్వంతరి నిఘంటువు, బసవరాజీయం వంటి గ్రంథాలలో కూడా వెల్లుల్లి చికిత్స విధానాల ప్రస్తావన ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు. భారతీయ వైద్య విధానాల్లో వస్తుగుణ దీపిక, వస్తుగుణ ప్రకాశిక గ్రంథాల్లో వెల్లుల్లి ఔషధ గుణాలను ప్రస్తావిం చారు. తల నొప్పి, క్రిమికీటకాల కాట్లు, నెలసరి నొప్పులు, పేగులలో పురుగులు, గడ్డలు, కణుతులు, హృదయ సంబంధిత వ్యాధులకు వెల్లుల్లి ఉత్తమ ఔషధంగా పనిచేస్తుంది. వెల్లుల్లి ధమనులు పూడుకుపోవడం, గట్టి పడటం వంటి వ్యాధులను నిరోధిం చడంతోపాటు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించగల దని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులతో పాటు వైద్యులు సైతం వెల్లడించారు.

### ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన

## బిలియనీర్ యూట్యూబర్ ఎవరో తెలుసా?

**27 ఏళ్ల యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ అసలు పేరు జిమ్మీ డోనాల్డ్‌సన్. ఇప్పుడు అధికారికంగా ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బిలియనీర్ అయ్యాడు. ఆయన ఇప్పుడు దాదాపు 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8,350 కోట్లు) విలువైన సంపదను కలిగి ఉన్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అతను ఈ సంపదను వారసత్వంగా పొందలేదు. కానీ దానిని తన సొంతంగా నిర్మించుకున్నాడు.**




**మిస్టర్ బీస్ట్ ఎవరు?**

జిమ్మీ మే 7, 1998న నార్త్ కరోలినాలోని గ్రీన్‌విల్లేలో జన్మించాడు. అతను కేవలం 12 సంవత్సరాల వయసులో "MrBeast%6000" అనే పేరుతో YouTube ను ప్రారంభించాడు. అతను కళాశాల నుండి తప్పుకుని పూర్తిగా కంటెంట్ సృష్టిని తన కెరీర్‌గా చేసుకున్నాడు. నేడు ఆయనకు MrBeast, Beast Reacts, MrBeast Gaming, MrBeast Philantropy వంటి YouTubeఛానెల్‌లు ఉన్నాయి. మొత్తం సబ్‌స్క్రైబర్‌లు 415 మిలియన్లకు పైగా ఉన్నారు. అతని ప్రధాన ఛానల్ 270 మిలియన్ల సబ్‌స్క్రైబర్‌లతో ప్రపంచంలోనే అత్యధిక సబ్‌స్క్రైబ్ చేయబడిన యూట్యూబ్ ఛానల్‌గా మారింది.

**మిస్టర్ బీస్ట్ విజయ గాథ:**

మిస్టర్ బీస్ట్ వీడియో గేమ్ వీడియోలు, ఇతర వీడియోలు చేయడం ప్రారంభించాడు. 2017లో అతని "కౌంటింగ్‌టు 100,000" వీడియో వైరల్ అయింది. అందులో అతను 44 గంటలు నిరంతరం లెక్కించాడు. దీని తరువాత అతను "200,000కి లెక్కించడం", "మొత్తం నిఘంటువు చదవడం" వంటి వింతైన, ఆకర్షణీయమైన వీడియోలను రూపొందించడం ద్వారా ప్రజాదరణ పొంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నాడు.

**స్టంట్, దాతృత్వానికి ఒక ప్రత్యేక ఉదాహరణ:**

2018 నుండి అతను "స్టంట్ ఫిలాంత్రోపీ" అనే కొత్త ట్రెండ్‌ను ప్రారంభించాడు. అంటే పెద్ద సవాళ్లతోపాటు భారీ మొత్తంలో డబ్బును విరాళంగా ఇవ్వడం. మొదట్లో కొందరికి $1,000 ఇవ్వడం ప్రారంభించాడు. అది క్రమంగా లక్షల డాలర్ల బహుమతిగా పెరిగింది. 2019లో అతను ఒక సవాలును నిర్వహించాడు. దీనిలో ఒక మిలియన్ డాలర్ల నగదు బహుమతిని అందుకోవలసి ఉంటుంది. చివరి వరకు వదులుకోని వ్యక్తివిజేత అయ్యాడు. మిస్టర్ బీస్ట్ తన సంపాదనలో ఎక్కువ భాగాన్ని కంటెంట్‌లోనే పెట్టుబడి పెడతాడు. 2022లో అతను తన బ్రాండ్‌ను $1.5 బిలియన్ల వాల్యుయేషన్‌తో పెట్టుబడిదారులకు పరిచయం చేశాడు.

**రికార్డు స్థాయి ఆదాయాలు, గుర్తింపు:**

2023లో టైమ్ మ్యాగజైన్ అతన్ని ప్రపంచంలోని అత్యంత ప్రభావవం తమైన 100 మంది వ్యక్తులలో చేర్చింది. 2024లో అతను ఫోర్బ్స్ జాబితాలో అత్యధికంగా సంపాదిస్తున్న యూట్యూబర్‌ల జాబితాలో స్థానం పొందాడు. ఆయన కంపెనీ MrBeast బర్గర్స్ 2023లో $223 మిలియన్లు సంపాదిస్తుంది. 2024 లో $700 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా. జూన్ 2024లో, కేవలం 26 వయసులో MrBeast అధికారికంగా బిలియనీర్ అవుతాడు. 30 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రపంచంలోని 16 మంది బిలియ నీర్లలో చేరతాడు. కానీ స్వయంగా ప్రతిదీ సంపాదించిన ఏకైక వ్యక్తి.




### లాభాల్లో ముగిసిన

## సూచీలు..

### 25 వేల ఎగువన నిఫ్టీ



**ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ అండతో సూచీలు వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభపడ్డాయి. ఈయూతో వాణిజ్య చర్చల గడువును జులై 9 వరకు పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడింది. తాత్కాలికంగా అనిశ్చితులు చల్లారడంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. నిఫ్టీ 25 వేల మార్కు ఎగువన ముగిసింది.**

సెన్సెక్స్ ఉదయం 81,928.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,721.08) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోరును కొనసాగించింది. ఇంట్రాడేలో 82,492.24 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 455.37 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 148 పాయింట్ల లాభంతో 25,001 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.75 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,332 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### 7000mAh బ్యాటరీతో ఐకూ నియో 10 గేమింగ్ ఫోన్

iQOO Neo 10 ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఐకూ మరో కొత్త మోడల్‌ను దేశీయ మార్కెట్‌లో లాంచ్ చేసింది. నియో సిరీస్‌లో 10ను iQOO Neo 10 తాజాగా తీసుకొచ్చింది. గేమింగ్ ప్రియులను దృష్టిలో పెట్టుకుని ఈఫోన్ విడుదల చేసింది. 144 ఎఫ్‌పీఎస్ గేమింగ్‌తో ఈ సెగ్మెంట్‌లో వస్తున్న తొలి ఫోన్ తమదేనని కంపెనీ పేర్కొంది. దీంతో పాటు 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 120W ఫాస్ట్ ఛార్జింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయి.నియో 10 స్మార్ట్‌ఫోన్ 6.78 అంగుళాల 1.5K అమోలెడ్ స్క్రీన్‌తో వస్తోంది. 144Hz రిఫ్రెష్ రేటు ఉంది. 5,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. స్నాప్‌డ్రాగన్ 8 జనరేషన్ 4 ప్రాసెసర్ ఉంది. గేమింగ్ కోసం క్యూ1 చిప్‌సెట్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15తో వస్తోంది. ఇందులో 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 882 ప్రధాన కెమెరా ఇచ్చారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ లభిస్తోంది. 8 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఉంది. ముందు వైపు 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. ముందూ, వెనుక కెమెరాలో 4kవీడియోలు రికార్డ్ చేయొచ్చు. గేమింగ్ సమయంలో ఫోన్ ఓవర్ హీట్ కాకుండా 7000mm sq వ్యాపర్ ఛాంబర్ థర్మల్ మేనేజ్‌మెంట్ ఉంది. ఐకూ నియో 10లో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. 120W ఫాస్ట్ ఛార్జింగ్‌తో వస్తోంది. ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఐపీ 65 రేటింగ్ ఉన్నాయి. బరువు 206 గ్రాములు. ఇక ధర విషయానికొస్తే ఈ ఫోన్ మొత్తం నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ౦128జీబీ వేరియంట్ రూ.31,999కు లభిస్తుంది. 8జీబీ౦256జీబీ వేరియంట్ రూ.33,999, 12జీబీ౦256జీబీ వేరియంట్ రూ.35,999గా నిర్ణయించారు. హైఎండ్ వేరియంట్ 16జీబీ౦512జీబీ స్టోరేజీతో వస్తోంది. దీని ధరను రూ.40,999గా నిర్ణయించారు. ప్రీ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. జూన్ 3 నుంచి అమెజాన్, ఐకూ ఇండియా ఈ స్టోర్లలో లభ్యమవుతుంది.



# స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి, మే26(నినాదం న్యూస్): ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 నాటికి భూ సమస్యల పరిష్కారానికి కృషి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

పెద్దపల్లి రూరల్ మే 26(నినాదం న్యూస్): జిల్లాలో పైలెట్ మండలం గా ఎంపికైన ఎలిగేడు లో జూన్ రెండు నాటికి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించి రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలిగేడు మండలం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి నూతన ఆర్ఓఆర్ చట్టం, భూ భారతి ప్రకారం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 2 నాటికి పైలెట్ మండలంలో ఉన్న భూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని, మన పరిధిలో ఉన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,ఎలిగేడు తహసిల్దార్ యాకన్న,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

-ప్రిన్సిపాల్ శ్రీనాథ్



మంథని టౌన్ మే 26 (నినాదం న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించిందని మంథని గురుకుల బాలుర పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో 2017 నుంచి ఇప్పటి వరకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గురుకుల విద్యా సంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు మూడు గంటల పాటు శిక్షణ 30 రోజులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలో దరఖాస్తు ఫామ్ పూర్తి చేయగలరని,మరిన్ని వివరాలకు కళాశాల పనివేళలో సంప్రదించ గలరని ఆయన తెలియజేశారు.

# రోగులకు సజావుగా సేవలు అందాలి

-ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



మంథని మే 26 (నినాదం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలు అందించా లని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం మంథని ప్రభు త్వ ఆసుపత్రిని ఆయన ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు సుమారు 250 మంది ఔట్ పేషంట్ సేవలు అందుతున్నాయని తెలుసుకున్న ఓపి సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వైద్య అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులను రాయాలని , అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని ఆయన తెలిపారు. వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆటంకం లేకుండా మంచి వైద్య సేవలను అందించాలని అన్నారు.ఆయన వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ల డ్రైవింగ్ వద్దు.. ప్రయాణికుల ప్రాణాలు ముద్దు

- సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి
- ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధన పై అవగాహన కల్పించిన సిఐ



సుల్తానాబాద్, మే 26(నినాదం న్యూస్): సెల్ ఫోన్ డ్రైవింగ్ వద్దని, ప్రయాణికుల విలువైన ప్రాణాలే ముద్దు అని ఆటో డ్రైవర్ లకు సుల్తానాబా ద్ సిఐ సుబ్బారెడ్డి చెప్పారు. సోమవారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని ఐ బి గెస్ట్ హౌస్ ఆ వరణలో మండల ఆటో డ్రైవర్లు, ఓనర్లతో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, డ్రైవింగ్ చేస్తూ రోడ్డు నియమాలు తప్పని సరిగా పాటిస్తూ, ప్రమాదాలు నివారించాలని ఆటో డ్రైవర్లకు సూచించారు. రాం గ్ రూట్లో డ్రైవింగ్ ప్రమాదకరమని దీన్ని ప్రతి ఒ క్కరు పాటించాలని అన్నారు. అలాగే డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ వాడకూడదని, ఇది చట్ట రీత్యా నేరమని అన్నారు. ఇష్టారాజ్యంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాన్ని కొని తెచ్చుకో కూడదని, ఏకాగ్రత ని డివేట్ గమ్యం చేరుకుంటారని అన్నారు. ఈ కా ర్యక్రమంలో మండల ఆటో డ్రైవర్ లతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం



పెద్దపల్లి, మే 26(నినాదం న్యూస్): ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జూన్ 3వ సోమవారం నాడు ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసుకునేందుకు మెగా క్యాంప్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం స్కూల్స్ స్టార్ట్ చేశాక క్యాంపులు ఏర్పాటు చేయాలని,జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రోల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్రా,జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి,ఈడీఎం కవిత,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కృషి





- మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలి
- డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్
- గ్రామీణ ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్
- సెంటర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్

మంథని మే26( నినాదం న్యూస్): యువత నైపుణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కృషి చేస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమల , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని పట్టణంలో బస్ డిపో సమీపంలో డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ వర్క్స్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సాంకేతికత పరంగా వారికి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. టీ వర్క్స్ బృందం నుంచి 3 శిక్షకులను నియమిస్తామని, భావితరాలకు విజ్ఞాన నిలయం గా మంథని ప్రాంతం నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.మన జిల్లా పరిధిలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రోటో టైపింగ్ %ల% ఇన్నోవేషన్ సెంటర్ ను పరిశీలించేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా వీటిని వినియోగించుకోవాలని అన్నారు. ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ కు దాదాపు 250 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతమైన మంథనిలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ తీసుకొని వచ్చామని, భవిష్యత్తులో ఇక్కడ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని చూపించి అనేక కంపెనీలను తీసుకొని వస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రోజు వారి జీవనంలో మనకు ఉన్న అనేక సమస్యలను సాంకేతికతను వినియోగించి చిన్న చిన్న మార్పులు చేస్తే పరిష్కారం అవుతాయని మనకు ఆలోచన వస్తుందని, అటువంటి ఆలోచనలను వాస్తవ రూపంలో దాల్చేందుకు సహకారం అందించే దిశగా టీ వర్క్స్, డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ బృందం ఆధ్వర్యంలో ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు వచ్చే నూతన ఆలోచనలను ఇక్కడ ఉన్న ప్రోటో టైపింగ్ యంత్రాల , మెషిన్ల ద్వారా తయారీకి ప్రయత్నిస్తామని అన్నారు. రోజువారి సమస్యల పరిష్కారం ఆలోచనలు ముందుగా చిన్న స్థాయిలో తయారుచేసి సరిగ్గా పని చేసినట్లయితే పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కూడా సహకారం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సంస్థలకులు జోగేందర్, ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 3 వేల మెగా వాట్ల సోలార్

# విద్యుత్ ఉత్పత్తి ప్రభుత్వ లక్ష్యం

- 4 పిఏసిఎస్ ఆధ్వర్యంలో ముందస్తుగా సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని మే 26( నినాదం న్యూస్) సహకార సంఘాల ద్వారా 3 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర ఐ.టీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంథని మండలం గుంజ పదుగు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ లో 2.90 కోట్ల నిధులతో పీఎం కుసుమ్ కార్యక్రమం క్రింద చేపట్టనున్న సోలార్ ప్రాజెక్టు మంజూరి పత్రాలను కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కే. రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం కుసుమ్ పథకాన్ని రైతులకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అనుకూలంగా ఉండేలా రాష్ట్రంలోనే మొదటిసారిగా మన జిల్లాలో 4 పొట్ల సోలార్ ప్రాజెక్టు మంజూరు చేసుకున్నామని , దీనికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిఏసిఎస్ మంథని, పిఏసిఎస్ అప్పన్నపేట, పిఏసిఎస్ కాల్వ శ్రీరాంపూర్, పిఏసిఎస్ ధర్మారం, పిఏసిఎస్ చొప్పదండి పరిధిలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం కరీంనగర్ సహకార బ్యాంకు నుంచి 3 కోట్ల రూపాయల రుణం మంజూరు చేసినందుకు సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ సహకార సంఘాలకు సోలార్ ప్రాజెక్టు ద్వారా 50 లక్షల రూపాయల ఆదాయం వస్తుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న ప్యాక్స్ ద్వారా సంవత్సరానికి 7300 కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా పెట్రోల్ పంప్, రైస్ మిల్ వంటి వివిధ వాణి వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు కృషి జరుగుతోందని అన్నారు.జిల్లాలో ఉన్న 131 పిఏసిఎస్ లలో కూడా పీఎం కుసుమ్ క్రింద సోలార్ ప్రాజెక్టు విస్తరించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాలను తీరుస్తూ మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాలకు ఆదాయ వనరులు సృష్టిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులకు, పరిశ్రమలకు గృహ వినియోగదారులకు ఇబ్బంది రావద్దని ప్రజా ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకొని వచ్చిందని, 3 వేల మెగావాట్ల ఉత్పత్తి మహిళా సంఘాలు, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. రైతు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, ఆధునిక పరికరాల సబ్సిడీ, సన్న వడ్లకు బోనస్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పీఎం కుసుమ్ క్రింద ప్రతి మండలంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చే కూడా సోలార్ ప్రాజెక్టు పెట్టించాలని నిర్ణయించి ముందుగా గుంజపదుగు, అప్పన్నపేట, ధర్మారం కాల్వ శ్రీరాంపూర్ 4 ప్యాక్స్ ఎంపిక చేసి అవసరమైన భూమి గుర్తించి మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఎన్.పి.డి.సి.ఎల్ తో చర్చించి ప్రాజెక్టు ఆమోదింప చేశామని, నాబార్డు వారు కూడా అతి తక్కువ ఒక్క శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేశారని, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి సంవత్సరం కనీసం 50 నుంచి 70 లక్షల వరకు ఆదాయం వస్తుందని , ప్యాక్స్ వద్ద నిధులు అందుబాటులో ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్డీవో సురేష్, పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ డైరెక్టర్లు సీఈవో బ్యాంకు సిబ్బంది అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

తెలంగాణ గ్రంథాలయ చైర్మన్ ఎండీ రియాజ్



ఆసిఫాబాద్,మే 26(నినాదం న్యూస్): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎండీ రియాజ్ అన్నారు. సోమవారం దహెగాం మండలంలోని ఇట్యాల గ్రామంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఎమ్మెల్సీ దండె విఠల్ లతో కలిసి పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు.

# పదవి ఉన్నా పదవి లేకున్నా ప్రజలతోనే లావణ్య..!



గోదావరిఖని మే 26 (నినాదం న్యూస్): గ్రామం లో నీ బోర్ మోటార్ పూర్తిగా కాలిపోవడం తో గ్రామస్తులు లావణ్య ను మోటార్ కావాలని అడిగిన వెంటనే మోటార్ కొనివ్వడం జరిగింది. తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ప్రజలకు సేవ చేయడం లో ముందుంటానని అన్నారు.రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో నీ కాలనీ వాసులు మంచినీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్యని బోర్ మోటార్ కావాలని అడగగా నే కొనివ్వడం జరిగింది మానవతా దృక్పథంతో సాయకులంగా స్పందించి పదవి ఉన్నా లేకున్నా గ్రామ సేవే నా లక్ష్యం అని లావణ్య అన్నారు . లావణ్య మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా అలాగే నాకు పదవి ఉన్నా లేకున్నా, నేను గ్రామ సేవ చేయడంలో ముందు ఉంటానని అన్నారు. ముందు ముందు గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# 25 కోట్లతో రామగుండం హైవే సర్వీస్ రోడ్ అభివృద్ధి పనులు



గోదావరిఖని మే 26 :నినాదం న్యూస్): రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సోమవారం రామగుండం హైవే లో చేపట్టిన సర్వీస్ రోడ్ విస్తరణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ పనులకు సుమారు రూ. 25 కోట్లు ఖర్చు అవుతుందని, నగర రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.పరిశీలన సందర్భంగా ఆయన ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) శాఖ మరియు సింగరేణి మున్సిపల్ అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అత్యుత్తమ నాణ్యతతో, నిర్దిష్ట కాలపరిమితిలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రామగుండం అభివృద్ధి లక్ష్యం ప్రజలకు మాత్రమే కాదు, పారిశ్రామిక అవసరాలకూ కీలక మార్గం. ట్రాఫిక్ భద్రత, వాహనదారుల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్ విస్తరణ ఎంతో అవసరం. ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు," అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.విస్తారిత ప్రజలు అభివృద్ధి పనులను హర్షంగా స్వీకరిస్తున్నారని, ప్రజా సహకారంతో రామగుండం మరింత అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆటలతో పిల్లలకు మానసిక ఉల్లాసం


-ఏఎస్పీ చిత్తరంజన్



ఆసిఫాబాద్ ,మే 26(నినాదం న్యూస్): ఆటలతో పిల్లలకు మానసిక ఉల్లాసం లభిస్తుందని జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. సోమవారం వాంకిడి పాత పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది పిల్లల కోసం ఏర్పాటు చేసిన కిడ్స్ జోన్ ను సీఐ సత్యనారా యణ, ఎస్ఐ లు ప్రశాంత్, మధుకర్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వార్టర్స్ లో ఉండే చిన్నారులు, బయటి విద్యార్థులు ఈ కిడ్స్ జోన్ ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఆటలు ఆడటం, వ్యాయామం చేస్తూ, ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో పిల్లల కోసం కిడ్స్ జోన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు

# విద్యుత్ కార్మికులకు రూ. కోటి ప్రమాద బీమా

**దేశ చరిత్రలోనే ఓ రికార్డు**
**ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**




హైదరాబాద్, (నినాదం): విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్‌లో ఎన్‌సీడీసీ ఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవ శాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు రూ.కోటి ప్రమాద బీమా చెక్కుతో పాటు విద్యుత్ శాఖలో నరేష్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా మరియు కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు, మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన Dp ÈMD వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్తు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**
**ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కార్యక్రమం**




మేడ్చల్ మల్కాజిగిరి,మే26,(నినాదం న్యూస్): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మారేడ్ పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో మెప్మా అధికారులు, బ్యాంకు మేనేజర్లు మహిళా సంఘాలతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరుల ను చేయాలనే సంకల్పంలో భాగంగా కంటోన్మెం ట్ మహిళలను కోటీశ్వరులను చేయడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో మెప్మా బ్యాంకు అధికారులు ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను, వినియోగించుకునే విధానాన్ని మహిళా సంఘాల సభ్యులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకుంటే విజయం సాధించవచ్చని, సలహాలు, సూచనలు అందించడానికి అధికారులతో పాటు తను ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఆలోచనలు ఎప్పుడూ పెద్ద స్థాయిలో ఉండాలని, దానికి తగ్గటు పట్టుదల కృషి ఉంటే తప్పక విజయం సాధించవచ్చని అన్నారు. పథకాలను వినియోగించుకునే వారికి ఎమ్మెల్యే అన్ని విధాల సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది, కుటుంబం బాగుంటేనే సమాజం బాగుటుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ మహిళల అభివృద్ధికి, సాధికారితకు పెద్ పీటవేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పట్టణ మిషన్ కో ఆర్డినే టర్ ప్రకాశ్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినే టర్ నర్సింహులు, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ రాజు నాయక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునంద తో పాటు పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్): రానున్న వర్షాకాలం నేపథ్యంలో సంబం ధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హను మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం వివిధ శాఖల అధికారులతో వరద ముప్పు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరఫున తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముంపు ప్రాంతాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపునీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటి కప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. చెరువుల కట్టలు బలోపేతంగా ఉండే టట్టు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన పాత భవనాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సరిపోను మందులు నిల్వలు ఉంచాలని పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాల న్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరం గల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్ అశ్వినితానాజీ వాకడే మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటున్న ట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపి సలీమా, ఇన్చార్జి కలెక్టర్ వై వి గణేష్, మేన శ్రీను, సిపిఓ సత్యనా రాయణరెడ్డి, డీఏవో రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మి రమాకాంత్, డిఎం హెచ్ఓ అప్పయ్య, ఆర్డిఓ కే.నారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు**
**సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష**
**ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్**



వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్): ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూప ర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు అన్నారు. ఆయన సోమవారం ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్‌తో కలిసి కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదు పాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా... జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఇదిలా ఉండగా అంతకుముందు హైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామ కృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్యశారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కెఎంసి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎంజిఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల సర్వేల్లో... సర్వేయర్ల పాత్ర గణనీయమైంది


**కలెక్టర్ ఇలా త్రిపాఠి**




నల్లగొండ ప్రతినిధి, (నినాదం): భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన, సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే, ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకించి రెవెన్యూకు సంబంధించి గ్రామాలు,మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయంలో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ 150 మంది లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. కాగా జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లకై మీ సేవ ద్వారా 819 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతన సోమవారం 409 మంది ధ్రువపత్రాలు పరిశీలించడం జరిగింది. 2వ విడత ఆగస్టులో మరో 410 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. లైసెన్స్ సర్వేయర్లకు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏడి సుజాత, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ రమణయ్య,సూపరింటిండెంట్ రాధాకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

NINADAM CINEMA

## పవన్ కళ్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

మరి హరవీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది. థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు. మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పారు. మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మూసివేత జరగదని దిల్‌రాజ్ స్పష్టం చేశారు. రెంట్, పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ చైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

## అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్

హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మాయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ఫ్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కాని తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగు తుంది.






## గ్యాంబ్లర్ టీజర్ విడుదల

సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గ్యాంబ్లర్స్'. చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'యుద్ధం ఎక్కడ మొదలు పెట్టాలో తెలియాలి.. జూదం ఎక్కడ ఆపాలో తెలియాలి' అనే డైలాగుతో ప్రారంభమైన టీజర్ ఆసక్తిగా ఉంది.

## 28న మిరాయ్ మూవీ టీజర్



హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్టులు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీజర్ రాబోతున్నట్లు ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటుందని టీం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో తేజ రన్నింగ్ ట్రైన్‌పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టుగా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

## కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

**ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు**



కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది. ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741